


ప్రలోభాలకు గురికాకుండా సరైన అభ్యర్థిని ఎన్నుకోండి.. గ్రామపంచాయితీల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా అధికారయంత్రాంగం.. జిల్లాలో మూడు దశల్లో ఎన్నికలు.. ఎన్నికల కోడ్ పక్కగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు.. ఓటర్లు ప్రశాంతంగా ఓటు హుక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు.. ఎన్నికల అక్రమాలపై నిర్భయంగా ఫిర్యాధు చేయండి

## గ్రామ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు....

# జాగ్రత్తగా ఓటు వేయండి

### వార్త ఇంటర్వ్యూలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : గ్రామ పంచాయితీల ఎన్నికలు గ్రామాల భవిష్యత్తును నిర్ణయిస్తాయి.. సరైన అభ్యర్థిని ఎన్నుకుంటేనే గ్రామాల సమస్యలు పరిష్కరం అవ్వతాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఓటర్లకు వార్త పత్రిక వేదికగా విజ్ఞప్తి చేశారు. వార్త పత్రిక ప్రతినిధితో కలెక్టర్ రాహుల్‌శర్మ గ్రామపంచాయితీ ఎన్నికల నిర్వహణపై వివరంగా మాట్లాడారు.

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 3 డిసెంబర్ 2025 | 16 పేజీలు





# సై

స్థానిక పోరులో బల నిరూపణకు నువ్వా నేనా..? పట్టు నిలుపుకునే దిశలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలు - అదేరీతిలో ప్రతిపక్షాలు గ్రామాల్లో వెడెక్కుతున్న వాతావరణం అంతిమంగా ప్రజలు పట్టం కట్టేదేవరికో..?

2లో

మహబూబాబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పల్లె పంచాయతీ ఎన్నికలకు అన్ని పార్టీలు సై అంటున్నాయి. స్థానిక పోరులో ఇటు అధికార పార్టీ అటు ప్రతిపక్ష పార్టీలు బల నిరూపనకై నువ్వా నేనా అన్నట్లు వ్యవహరించడంతో ఒక్కసారిగా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వెడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఒకరికి అవకాశం ఇవ్వగా అదే పార్టీలో టీకెట్ ఆశించి భంగపడ్డ నేతలు సైతం స్వతంత్ర్య అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు. అదేవిధంగా ప్రతి పక్ష పార్టీలోను వర్గపోరు ఏర్పడి ఒక వర్గానికి టికెట్ ఇవ్వగా మరో వర్గం వారు కూడా స్వంతత్ర్య అభ్యర్థులుగా బరిలో నిలిచారు.



2లో

## గడువులోగా పనులు పూర్తి చేయాలి

గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్.. మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచన.. పొరపాట్లకి తావు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు

- అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసేవారే కావాలి
- ప్రజా సమస్యలపై అవగాహన అవసరం
- సమర్థులైన వారికే ఓటర్ల మద్ధతు
- స్థానిక నాయకులను కోరుతున్న పల్లె ఓటర్లు
- సర్పంచ్ అభ్యర్థులపై పల్లె ప్రజల స్పష్టత

పంచాయతీ ఎన్నికల సమయంలో పల్లెల్లో ఓటర్లు స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే దానిలో ఎలాంటి సందేహం లేదు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులనే సర్పంచ్‌గా ఎన్నుకోవాలని ఓటర్లు చర్చించుకుంటున్నారు. జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. తొలి విడత నామినేషన్‌ల పర్వం ముగిసి మరోవైపు రెండో విడత నామినేషన్‌ల ప్రక్రియ సాగుతుంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్ పదవిని దక్కించుకు నేందుకు ఆశావాహులు పోటీపడుతున్నారు.

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

# స్థానికంగా ఉండేవారికే ఓటు..!



2లో

## గ్రామ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు...

# జాగ్రత్తగా ఓటు వేయండి

మొదటిపేజీ తరువాయి

**వార్త ప్రతినిధి :** గ్రామపంచాయితీ ఎన్నికల ఎన్ని దశల్లో జరుగనున్నాయి.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికలు మూడు దశల్లో జరుగనున్నాయి. మొదటి విడతలో గణపురం, రేగొండ, గోరికొత్తపల్లి, మొగుళపల్లి, రెండవదశలో చిట్యాల, భూపాలపల్లి, టేకుమట్ల, పలిమెల, మూడవ దశలో కాటారం, మహాదేవ్‌పూర్, మహాముత్తారం, మల్హార్‌రావు మండలాల్లోని 248 గ్రామపంచాయితీలకు ఎన్నికలు జరుగనున్నాయి. 2,012 వార్డులున్నాయి. మొదటి, రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్న గ్రామపంచాయితీ ఎన్నికల్లో పోటిచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించడం జరిగింది. మొదటిదశ ఎన్నికలు ఈనెల 11వ తేదిన, రెండవ దశ ఎన్నికలు 14వ తేది, మూడవ దశ ఎన్నికలు 17వ తేది జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఓట్ల పోలింగ్, మధ్యాహ్నం 2 నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది.



**వార్త ప్రతినిధి :** ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** జిల్లాలో మొత్తం 3,02,147 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు 248 గ్రామపంచాయితీలను 77 క్లస్టర్లుగా విభజించడం జరిగింది. ఎన్నికల విధుల్లో 2,523 మంది పిఓలు, 3,059 మంది ఓపిఓలు, 370 మంది స్టేజీ రిటర్నింగ్ అధికారులు, 93 మంది ఏఆర్వోలు, 42 మంది జోనల్ అధికారులతో పాటు ఎస్ఎస్‌జీ, ఎంఎంసీ టీంలు ఎన్నికల విధుల్లో ఉండనున్నాయి. వీరితో పాటు పోలీస్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొనున్నారు. పోలింగ్ నిర్వహించేందుకు జిల్లాల్లో 2,225 మంది బ్యాలెట్ బాక్సులు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి.

**వార్త ప్రతినిధి:** వాడుకలో ఉన్న సింబల్స్ మాత్రమే కేటాయించాలనే డిమాండ్స్ అభ్యర్థుల నుంచి ఉన్నాయి.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం అభ్యర్థులకు సింబల్స్ కేటాయించడం జరుగుతుంది. తెలుగు అక్షరాల మాల ఆధారంగా పేరులో మొదటి అక్షరం బట్టి అభ్యర్థులకు సింబల్స్ కేటాయిస్తాం.

**వార్తప్రతినిధి:** పోలింగ్ శాతం పెంచేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** జిల్లాలో పోలింగ్‌శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. తెలంగాణ సంస్కృతిక సారధి కళకారులతో ప్రచారం నిర్వహిస్తాం. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో 95శాతం పోలింగ్ జరిగింది. ఈసారి పోలింగ్‌శాతంను పెంచేలా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నాం. ఓటర్లకు పోలింగ్ కేంద్రాల సమాచారం, ఓటర్ స్లిప్స్ నమోదు వంటి విషయాలపై ఓటర్ల సౌకర్యర్థాం ఎన్నికల సంఘం టి.పోల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది.

**వార్త ప్రతినిధి:** ఎన్నికల కోడ్‌ను పక్కగా అమలుచేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటాన్నారు.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** జిల్లాలో ఎన్నికల కోడ్‌ను పక్కగా అమలుచేస్తున్నాం. ఎన్నికల ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటుచేయడంతో పాటు జిల్లాలో రెండు చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి ఎన్నికల కోడ్‌ను పర్యవేక్షిస్తున్నాం. గ్రామాల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్‌షాపుల నిర్వాహులకులపై చర్యలకు ఇప్పటికే ఎక్సైజ్, పోలీస్ శాఖలకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఎన్నికల కోడ్ ఎక్కడ ఉల్లంఘణలు జరిగిన ప్రజలు నిర్భయంగా 8712658178 నెంబర్‌కు ఫిర్యాధు చేయాలి. ఫిర్యాధుదారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరిగింది.

**వార్త ప్రతినిధి:** వేలం పాట నిర్వహించి గ్రామపంచాయితీలు ఏకగ్రీవం అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.


**కలెక్టర్ రాహుల్‌శర్మ:** జిల్లాలో ఇప్పటి వరకు ఏ గ్రామపంచాయితీ ఏకగ్రీవం కాలేదు. ఒకవేళ గ్రామాల్లో ఓటర్ల సమక్షంలో వేలం పాట నిర్వహించి సర్పంచి పదవి పొందిన వ్యక్తి ఒక్కరే నామినేషన్ ధాఖాలు చేసి ఏకగ్రీవం అయినట్లు మా దృష్టికి వస్తే వెంటనే ఎన్నికను రద్దు చేయడం జరుగుతుంది. ప్రజాస్వామ్యబద్ధంగా మాత్రమే ఎన్నికల బరిలో నిలిచి గెలవాలి.

**వార్త ప్రతినిధి:** వెబ్‌కాస్టింగ్ ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అమలు చేస్తున్నారు.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** జిల్లాలో మొత్తం 303 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించాం. ఇందుల్లో 106 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటికే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం కుడా జరిగింది. వెబ్‌కాస్టింగ్‌ను కలెక్టరేట్‌లో స్క్రీ ఏర్పాటుచేసి పర్యవేక్షించడం జరుగుతుంది.

**వార్త ప్రతినిధి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్లకు ఎటువంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు.

**కలెక్టర్ రాహుల్‌శర్మ:** గ్రామపంచాయితీలకు జరిగే ఎన్నికల గ్రామ సమస్యలను పరిష్కరించే వారికే ఓటు వేయండి. ఎటువంటి ప్రలోభాలకు తలోగ్గకుండా నిర్భయంగా నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకొండి. గ్రామ సమస్యల పేరిట అధికారుల చూట్టు ఇక తిరగకుండా సమస్యలను పరిష్కరించే సమర్థులేవరో గుర్తించి ఓటు వేసి గెలిపించుకోవాలి. నూతన ఓటర్లు తమ ఓటర్లు ప్రలోభాలు, కులాల సమీకరణల వైపు ఉండకుండా మొదటి సారి వేసే ఓటుతో సమర్థులకు పట్టంకట్టండి. గ్రామాల్లో సరైన నాయకత్వం ఉంటేనే పల్లెలు అభివృద్ధి చెందుతాయి.




# స్థానికంగా ఉండేవారికే ఓటు..!

**అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసేవారే కావాలి...**

**ప్రజా సమస్యలపై అవగాహన అవసరం**

**సమర్థులైన వారికే ఓటర్ల మద్ధతు..**

**స్థానిక నాయకులను కోరుతున్న పల్లె ఓటర్లు..**

**సర్పంచ్ అభ్యర్థులపై పల్లె ప్రజల స్పష్టత..**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో**

పంచాయతీ ఎన్నికల సమయంలో పల్లెల్లో ఓటర్లు స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే దానిలో ఎలాంటి సందేహం లేదు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులనే సర్పంచ్‌గా ఎన్నుకోవాలని ఓటర్లు చర్చించుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. తొలి విడత నామినేషన్‌ల పర్వం ముగిసి మరోవైపు రెండో విడత నామినేషన్‌ల ప్రక్రియ సాగుతుంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్ పదవిని దక్కించుకు నేందుకు ఆశావాహులు పోటీపడుతున్నారు. బరిలో నిలిచే అభ్యర్థులంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వేకువజామునే వెళ్లి నిమగ్నమై పోగా, ఓటర్లు సైతం ఎవరికి ఓటు వేయాలనే దిశగా ఆలోచిస్తున్నారు. సర్పంచ్‌గా ఎవరైతే తమ గ్రామానికి మేలు జరుగుతుందని చర్చించుకుం టున్నారు. దీంతో పల్లెపోరు మరింత ఆసక్తికరంగా మారిపోయింది. ప్రధాన పార్టీ మద్ధతుతో నలిచిన అభ్యర్థులతో పాటు స్వతంత్రులుగా పోటీ చేస్తున్న వారి అంశాలను ఓటర్లు నిశితంగా పరిశీలిస్తున్నారు. గ్రామ సమస్యలపై పట్టుందా..సామాజిక సేవాభావం ఉందా..పల్లె పాలనను నిర్వహించ గలిగే సత్తా ఉందా..సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించగలిగే పరిజ్ఞానం కలిగి ఉన్నారా.. విద్యావంతులేనా ఇలా పలు అంశాలను పరిశీలిస్తున్నారు. అలాగే ఎంపీ, ఎమ్మెల్యే, జడ్పీ ఛైర్మన్ వంటి ఇతర ప్రజాప్రతినిధుల నుండి నిధులను రాబట్టగలిగే నేర్పరితనం ఉందా..ముఖ్యంగా ఎన్నికల వరకు గ్రామాల్లో ఉండి, గెలుపొందాక పట్టణాలకు మకాం మార్చే ఆలోచన ఉందా వంటి అంశాలను పరిశీలిస్తున్న ఓటర్లు అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటు పడే లక్షణాలు కలిగిన వారికి మద్ధతునిచ్చేందుకు ఓటర్లు సిద్ధమవు తున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. పార్టీ ఎన్నికలు కానప్పటికీ సర్పంచ్‌లు భవిష్యత్ రాజకీయాల్లో పార్టీ బలోపేతంపై కీలకం కానున్నారు. దీంతో అన్ని పార్టీలు బలమైన అభ్యర్థులను బరిలో నిలపాలని భావిస్తున్నాయి. అలాగే ప్రధాన పార్టీల మద్ధతుతో పోటీ చేస్తే ఆర్థిక వెసులుబాటు కలుగనుండడంతో పాటు విజయావకాశాలు ఎక్కువగా ఉండడంతో పోటీలె ఎవరిని నిలిపితే బాగుంటుంది..గెలిచే అవకాశాలు ఎవరికి ఉన్నాయనే దిశగా పార్టీలు అభిప్రాయ సేకరణ చేపడుతున్నాయి. ఇందుకు గ్రామాలు, సామాజిక వర్గాల వారీగా పార్టీ క్యాడర్‌తో సమావేశాలు నిర్వహిస్తూ అభ్యర్థుల బలబలాలపై ఫీడ్ బ్యాక్ తీసుకునే పనిలో పడ్డాయి. ఇది ఇలా ఉండగా కొన్ని చోట్ల మాత్రం ఏకగ్రీవం దిశగా ప్రయత్నాలు సాగుతు న్నాయి. అభ్యర్థులు నువ్వా..? నేనా...? అన్నట్లుగా పోటీపడుతుండగా కొన్నిచోట్ల ఏకగ్రీవం చేసుకోవాలని గ్రామస్థులు ఆలోచిస్తున్నారు. ఏకగ్రీవంగా సర్పంచ్‌ను ఎన్నుకోవడం ద్వారా గ్రామ అభివృద్ధికి కలిసి వస్తుందని, తద్వారా సమస్యలు సైతం పరిష్కారమవుతాయని పలు గ్రామాల ప్రజలు భావిస్తున్నారు.

# గడువులోగా పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్.**

**మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని సూచన**

**పొరపాట్లకి తావు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు**

**రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని హెచ్చరిక.**

**ముందస్తుగా వనదేవతల దర్శనానికి వస్తున్న భక్తులకు ఆటంకం కలిగించవద్దని సూచన.**



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంగళ వారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్ర దాయాలు ప్రతిబింబించేలా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని , రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మేడారం జాతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. సోమవారం రోజు కూడా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మేడారంలో విస్తృతంగా పర్యటించి జాతర అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ క్రమంలో మంగళవారం కూడా మేడారంలో ఆకస్మికంగా పర్యటించారు.నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్స్ రైలింగ్ పనులను మేడారం స్తూపం వద్ద సర్కిల్ సుందరీకరణ పనులను, పరిశీలించి జాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తు వనదేవతల సందర్శనార్థం మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన గడువులోపు అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో,ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పల్లె పంచాయతీకి సై

**స్థానిక పోరులో బల నిరూపణకు నువ్వా నేనా..?**

**పట్టు నిలుపుకునే దిశలో అధికార కాంగ్రెస్ పార్టీ**

**ఎత్తుగడలు - అదేరీతిలో ప్రతిపక్షాలు**

**గ్రామాల్లో వెడెక్కుతున్న వాతావరణం**

**అంతిమంగా ప్రజలు పట్టం కట్టేదేవరికో..?**

**మహబూబాబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పల్లె పంచాయతీ ఎన్నికలకు అన్ని పార్టీలు సై అంటున్నాయి. స్థానిక పోరులో ఇటు అధికార పార్టీ అటు ప్రతిపక్ష పార్టీలు బల నిరూపనకై నువ్వా నేనా అన్నట్లు వ్యవహరించడంతో ఒక్కసారిగా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వెడెక్కింది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఒకరికి అవకాశం ఇవ్వగా అదే పార్టీలో టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు సైతం స్వతంత్ర్య అభ్యర్థులుగా నామినేషన్‌లు దాఖలు చేశారు. అదేవిధంగా ప్రతి పక్ష పార్టీలోను వర్గపోరు ఏర్పడి ఒక వర్గానికి టికెట్ ఇవ్వగా మరో వర్గం వారు కూడా స్వంతత్ర్య అభ్యర్థులుగా బరిలో నిలిచారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పెట్టిన హామిలు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో ప్రజలు కొంత విరక్తితో ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా యూరియా కోరత ఏర్పడడంతో యూరియా సరైన సమయంలో అందకపోవడంతో ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురైందని రైతులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన బిఆర్ఎస్ పార్టీ ఓటర్ల సానుభూతి పొందనుంది. అధికార పార్టీ సంక్షేమ పథకాల అమలులో వెనుకబడడం ప్రతిపక్ష పార్టీలకు కలిసొచ్చే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. స్థానిక పోరులో ప్రజలు పార్టీని చూడకుండా నిలబడే అభ్యర్థికే మొగ్గుచూపడంతో ఏ పార్టీ అభ్యర్థి గెలిచేది చెప్పలేని పరిస్థితి నెలకొంది. మహబూబాబాద్ జిల్లాలో కొన్ని మండలాల్లో నామినేషన్‌ల పర్వం పూర్తికాగా మరికొన్ని మండలాల్లో నాయకులు నామినేషన్‌లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్‌లు దాఖలు చేసిన నాటి నుండే అభ్యర్థులు గెలుపుపై పలు వ్యూహాలు రచిస్తున్నారు. కొంతమంది నాయకులు గతంలో చేసిన అభివృద్ధిని నమ్ముకుంటే మరికొంతమంది తమ కుల బలాన్ని నమ్ముకొని తామంటే తాము గెలుస్తామని ధీమాతో ఉన్నారు. ఏది ఏమైనా స్థానిక పోరులో అభ్యర్థుల భవితవ్యం తెలాలంటే కొన్నిరోజులు వేచిచూడాల్సిందే.



# బిజెపి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధికి కేంద్రం నిధులు

**-బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీప్రసాద్ రావు**



సంగెం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

బిజెపి అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామాల అభివృద్ధికి కేంద్ర నిధులు వస్తాయని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఖాళి ప్రసాద్ రావు పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా సంగెం మండల పరిధిలోని గవి చర్ల గ్రామ సెంటర్లో కొనసాగుతున్న రెండవ విడత నామినేషన్ల ప్రక్రియలో భాగంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు గవి చర్ల గ్రామ నామినేషన్ సెంటర్ ను సందర్శించారు. బిజెపి పార్టీ నుండి వార్డు మెంబర్లు, సర్పంచులుగా బరిలో ఉన్న బిజెపి అభ్యర్థులకు నామినేషన్ పత్రాలను అందజేసి గ్రామాల్లో బిజెపి విజయకేతనం చాటాలని వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధించాలంటే అధిక నిధులు అవసరమని , తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే నిధులు కోసమోదలు కావని గ్రామాలు సంపూర్ణ స్థాయిలో అభివృద్ధి సాధించాలంటే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వము నిధులు ఇవ్వాల్సి ఉందని అందుకు అధిక నిధులు కావాలంటే గ్రామాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను వార్డు మెంబర్లు సర్పంచులను గెలిపించి తీరాలని ప్రతి గ్రామాన బిజెపి జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. వార్డు మెంబర్ల నుండి మొదలుకొని జడ్పిటిసి స్థాయి వరకు అన్ని స్థానాల్లో బిజెపి నుండి అభ్యర్థులను బరిలో దింపాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిధులతోనే అభివృద్ధి సాధ్యపడుతుందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని దీనిని ప్రధానంగా ప్రచార ప్రచార అస్త్రాలుగా మలుచుకొని ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బుట్టి కుమారస్వామి, ఎండి రహమతుల్లా, రంగరాజు కృష్ణ, హింగే మురళి, మాజీ ఎంపిటిసి, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 02, ప్రభాతవార్త:



బొబ్బగట్టు చెరువులో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం మంగళవారం లభ్యం అయిందని భూపాలపల్లి పోలీసులు తెలిపారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో బొబ్బ గట్టు చెరువులో ఒక తెలియని వ్యక్తి మృతి దేహం తెలియాడుతున్నట్లు భూపాలపల్లి మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ గుండు ప్రశాంత్ ఫిర్యాదు అందజేయగా , చెరువులో చేపల వేటకు వెళ్లిన కుంట్ల స్వామి అనే వ్యక్తి మొదట మృతదేహాన్ని గమనించినట్లు తెలిసింది పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా పురుషుడిగా కనిపిస్తున్న మృతుడు నీలం రంగు టీ షర్టు నలుపు రంగు పాయింటు కాకి కలర్ సాక్సులు ధరించి ఉన్నాడని మృతుడి వివరాలు తెలియ రాలేదని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఈ ఘటనపై భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని మృతుడి గుర్తింపు కోసం ప్రజలు సహకరించాలని ఎవరైనా సమాచారం తెలిసిన పక్షంలో వెంటనే భూపాలపల్లి పోలీసులను సంప్రదించాలని పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

## చోరీ కేసులో నిందితుని అరెస్ట్

కాజీపేట్ డిసెంబర్2(ప్రభాతవార్త)



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియా నందు మడికొండ ఇన్స్పెక్టర్,పుల్యాలా.కిషన్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తుండగా అక్కడ ఒక వ్యక్తిఅనుమానస్పదంగా తిరుగుతుఉండడం గమనించి అతనిని పట్టుకొని విచారించాగా అతడు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వెంటనే ఇద్దరు ప్రభుత్వ అధికారులను పంచులుగా నియమించి అతని వివరాలు వారు అడుగగా అతడు అతని పేరు.ఉమాకాంత్ యాదవ్ తండ్రి మేవాలాల్, వయసు,29సంవత్సరాలు,కులం,యాదవ్, వృత్తి,కూలి,గ్రామం,హర్ బస్పూర్,తాలూకా,సదర్,జిల్లా,జాన్ పూర్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అని తెలిపాడు. తాను రెండు సంవత్సరాలకింద మడికొండ ఇండస్ట్రీ నందు ఉన్న పవర్ లూమ్ కంపెనీ యందు పనిచేస్తు ఉండేవాడు.ఆ సమయంలో కంపెనీ ఇచ్చే జీతం సరిపోక ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో అందులో ఉన్న నల్ల.రాజ్యలక్ష్మి ్మ కంపెనీ నందు ఉన్న పానల్ బోర్డ్స్,ఫిల్టర్స్,డ్రాప్ పిన్ బాక్స్ వంటి ముఖ్య పరికరాలు దొంగలించి వాటిని అప్పుడే అమ్మితే ఎవరికైనా అనుమానం వస్తుందని గ్రహించి వాటిని అక్కడే ఉన్న కంపెనీ కి సంబంధించిన కంటైనర్ నందు వేసి తాళం వేసి వెళ్ళాడు.ఇపుడు వాటి గురుంచి అందరు మర్చిపోయి ఉంటారని ఎవరికీ ఎలాంటి అనుమానం రాదనీ గ్రహించి మంగళవారం రోజు వచ్చి అట్టి సామాన్లను తీసి ఎవరికైనా అమ్ముదామని చూస్తుండగా పోలీస్ వారు పట్టుకొని అట్టి సామాన్లను స్వాదినం చేసుకొని రిమాండ్ కు తరలించారు.ఈ సందర్భంగా మడికొండ, ఇన్స్పెక్టర్,పుల్యాలా.కిషన్,మాట్లాడుతూ నేరస్థులు ఎంత కాలం అయినా శిక్ష అనుభవించక తప్పదని ఎవరు కూడా ఎలాంటి దొంగతనాలకు పాలపడకూడదని హెచ్చరించారు.నిందితుడిని పట్టుకోవడం లో సహాయ పడిన సిబ్బందిని పోలీస్ ఉన్నతధికారులు అభినందించారు.

## ముగిసిన రెండో విడత నామినేషన్ల పర్వం

బయ్యారం,ప్రభాత వార్త,డిసెంబర్ 2.

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సందడి జోరుగ కొనసాగుతోంది.సర్పంచ్ పదవి దక్కించుకునేందుకు అభ్యర్థులు పోటీపడుతున్నారు.పంచాయతీ ఎన్నికలకు రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమై,నేటితో రెండో విడత నామినేషన్ల గడువు ముగిసింది.రెండో విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజైన మంగళవారం మండల వ్యాప్తంగా 29 సర్పంచ్ స్థానాలకు 167 నామినేషన్లు,252 వార్డు మెంబర్ స్థానాలకు 679 నామినేషన్లు దాఖలైనట్లు ఆర్ఓ,ఏఆర్ఓ అధికారుల ద్వారా స్వీకరించినట్లు ఎంపిడిఓ దీపిక తెలిపారు.

## ఏండ్లు గడిచిన ప్రజలు మరిచిపోని నాయకుడు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామ రాజకీయాలు అతి రసవత్తరంగా సాగుతున్నాయి. పోటపోటీగా నామినేషన్లు జరుగుతున్నాయి. సర్పంచ్ పదవికి నేనంటే నేనంటూ పోటీదారులు పోటీ పడుతున్నారు. మాజీ నాయకులు గతంలో తము చేసిన అభివృద్ధి పనులను చెప్పుకుంటూ మరింత అభివృద్ధి చేస్తామంటూ నామినేషన్ వేస్తే, యువతగా గ్రామంలో మార్పు తీసుకొస్తా అని యువ నాయకులు నామినేషన్ వేస్తున్నారు. వీరందరి మధ్యన జనం మర్చిపోయాడు అనుకున్న నాయకుడు రాజగోపాల్ రావు మళ్ళీ నా జీవితం గ్రామ సేవకే అంకితం అంటూ సర్పంచ్ స్థానానికి పోటీపడుచున్నారు. గ్రామం లో సర్పంచ్ స్థానానికి సై అంటూ గట్టి పోటీనిస్తూన్నారు.పుట్టి పెరిగిన గ్రామంలో జీవితాన్ని గడుపుతూ గ్రామ ప్రజలకు సేవ చేయాలని తన జీవిత సంకల్పం అని తెలుపుతున్నారు. 30 సంవత్సరాలకు ముందు గ్రామంలో సర్పంచ్ గా ఎన్నికై గ్రామ ప్రజలకు సేవ చేశానని అప్పటి కాలంలోనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్లడానికి తన వంతుగా కృషి చేశానని తెలిపారు. గతంలో తుంగూరు గ్రామాభివృద్ధిలో కుటుంబ పాత్ర ఎనలేనిదని తుంగూరు గ్రామానికి అభివృద్ధి కోసం పాఠశాల భవనాలు నిర్మించడానికి తన అమ్మానాన్న పేరు మీద స్థలాన్ని ఇచ్చానని, అలాగే అనేక సామాజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నమని తెలిపారు. తను ఎక్కడ ఉన్నా తన గ్రామాన్ని మర్చిపోలేదని కొన్ని సమస్యల కారణంగా కొన్ని రోజులు గ్రామానికి దూరమై పరదేశానికి వలస వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. మళ్లీ ఇన్ని రోజుల తర్వాత గ్రామంలో సర్పంచ్ స్థానం జనరల్ గా రిజర్వ్ కావడంతో పోటీ చేస్తున్నానని తెలిపారు. గతంలో గ్రామానికి ఎంతో సేవ చేశామని ఇప్పుడు వచ్చిన అవకాశంతో తన జీవితం చివరి దశలో గ్రామ సేవలో గడపాలని కృత నిశ్చయంతో ఉన్నానని గ్రామంలోనే ఉంటూ ప్రజాసేవలో గడపాలని సంకల్పంతో సర్పంచ్ పదవికి పోటీ పడుతున్నట్టు తెలిపారు. ఈ సర్పంచ్ పదవి ఏదో ఆశించి పోటీపడుతున్నది కాదని గ్రామ అభివృద్ధిలో వెనుకబడిందని మండలంలో అతిపెద్ద మేజర్ గ్రామానికి గ్రామపంచాయతీ దిక్కులేదని ఈ దుస్థితి మన గ్రామానికి ఎందుకు వచ్చిందని బాధనిపిస్తుందని తెలిపారు.ఒకప్పటి గ్రామ పరిస్థితులు చూసి ఇప్పటి పరిస్థితులను చూసి బాధనిపించిందని ఎందుకు ఈ గ్రామం అభివృద్ధిలో ఇంత వెనుకబాటుగా ఉందని బాధతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని కృత నిశ్చయంతో సర్పంచ్ గా నామినేషన్ వేసినట్టు తెలిపారు. ఈసారి సర్పంచ్ గా తనకు అవకాశం ఇస్తే ప్రభుత్వం ఇచ్చే నిధులతో గ్రామానికి మంచి గ్రామపంచాయతీ, గ్రంథాలయ భవనం, దోబీ ఘాట్, యువతకు జిమ్, సీసీ రోడ్లు చేపించాలనేదే తన లక్ష ్యమని తెలిపారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం తన కుటుంబ సభ్యులు ఎంతో భూమిని దానంగా ఇచ్చారని అదేవిధంగా గ్రామపంచాయతీ భవనాన్ని కూడా గెలిచిన వెంటనే నిర్మాణం చేస్తానని తెలిపారు. 30 సంవత్సరాల తర్వాత ప్రజా సేవ చేయాలని సంకల్పంతో మీ ముందుకు వస్తున్నాను ఎటువంటి నిధులు లేని కాలంలో పంచాయతీకి వచ్చే డబ్బులతో గ్రామ అభివృద్ధి ఎంతో గొప్పగా చేశానని అంతకంటే మరింత గొప్పగా తుంగూరు గ్రామ అభివృద్ధి చేయాలని సంకల్పంతో ముందుకు వస్తున్నానని. ప్రజలంతా ఆలోచించి తమ గ్రామ అభివృద్ధికి ఎవరైతే సహకరిస్తారో గ్రామ అభివృద్ధిలో ఎవరైతే పాలుపంచుకోగలుగుతారు ఎవరైతే నిస్వార్థంగా సేవ చేయగలరు గ్రామ మంచిని అభిలాషించే వారెవరో గుర్తించి అలాంటి నాయకున్ని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని కోరుతున్నట్టు తెలిపారు.

## నిబద్ధత వ్యక్తి సిద్ధోజు బాబు

**- ఇన్చార్జి రిజిస్టర్ ఆచార్య కట్ల రాజేందర్**

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 2 ప్రభాతవార్త :



కాకతీయవిశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రిటైర్డ్ సిద్ధోజు బాబు యాది సభ సెనేట్ హాల్లో యూనివర్సిటీ ప్రిన్సిపాల్ ఆచార్య తాళ్ల మనోహర్ అధ్యక్షతన నిర్వహించారు. యాదిసభకు ముఖ్యఅతిథిగా ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య కట్ట రాజేందర్ మాట్లాడుతూ సిద్ధోజు బాబు ఒక నిబద్ధత వ్యక్తి కలిగిన పనిపట్ల అంకితభావంతో పనిచేసిన మనిషి విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న వాళ్లకి సిద్ధూజు బాబు అంకిత భావంతో పనిచేసే వాళ్ళకి ఒక ఆదర్శవంతమైనటువంటి వ్యక్తిగా మన నుంచి వెళ్ళిపోవటం చాలా బాధాకరం అన్నారు. ఫైనాన్స్ ఆఫీసర్ ఎండి.అభిబు మాట్లాడుతూ సిద్ధోజి బాబు ఒక నిబద్ధత కలిగినటువంటి మనిషి అని, అతని నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. డా. కోల శంకర్ ప్రొఫెసర్ కిష్టయ్య, ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ, ప్రొఫెసర్ స్వర్ణలత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్స్ రిజిస్ట్రార్ ప్రణయ్ కుమార్, సూపరింటెండెంట్ నేతాజీ సిద్ధోజుబాబు, కుమారుడు అజయ్, బ్రహ్మం, విద్యాసాగర్, ఓం బ్రహ్మం, అశోక్ బాబు, మామిడాల సుధాకర్, శోభారమేష్ డాక్టర్ సుధాకర్ తోపాటు నాన్‌టీచింగ్, టీచింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## వంగరపోలీస్ స్టేషన్ ను తనిఖీ

భీమదేవరపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త:



పీవీ స్వగ్రామ వంగర పోలీస్ స్టేషన్ ను ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తనిఖీ చేశారు. మంగళవారం రోజున వంగర పోలీస్ స్టేషన్ ఏసీబీ ప్రశాంత్ రెడ్డి సందర్శించి పెండింగ్ కేసులు నిందితుల అరెస్టు రౌడీషీటర్లు వివరాలు రోడ్డు ప్రమాదాల నివారణ తీసుకురా చర్యలు కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులు సంబంధించిన దర్యాప్తు వివరాలు స్టేషన్ ఎస్ఐని అడిగి తెలుసుకున్నారు.రికార్డులను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని సమస్య పరిష్కారం అవుతుందని నమ్మకాన్ని కలిగించాలని, ఫిర్యాదు కు వెంటనే స్పందించాలని ఇవ్వ పోలీసులకు ఉన్న నమ్మకాన్ని తగ్గకుండా పోలీసులు నిజాయితీగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సిఐ పులి రమేష్, ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-నేటి నుండి మూడవ విడత నామినేషన్‌ల స్వీకరణ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు 3వ విడత షెడ్యూల్ నేడు ప్రకటించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలో మూడు విడతలుగా 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నామని ఇప్పటికే మొదటి, రెండో విడత ఎన్నికల నిర్వహణకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. మొదటి విడతకు గత నెల 27న నోటిఫికేషన్ జారీ చేశామని, అందుకు సంబంధించి నామినేషన్ల ఉప సంహరణ 3వ తేదీన సాయంత్రం 3 గంటలతో ముగుస్తుందని,



సాయంత్రం 3 గంటల తరువాత పోటీల్లో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారని తెలిపారు. అలాగే 2వ విడత నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 2వ తేదీతో ముగిసినట్లు తెలిపారు. 3వ విడత నామినేషన్ల ప్రక్రియ డిసెంబర్ 3వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభం అవుతుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, 6వ తేదీన నామినేషన్ల పరిశీలన 6వ తేది 5 గంటల తరువాత నిర్ధారిత నామినేషన్ల జాబితా ప్రకటన, 7వ తేదీన అప్పీల్స్, 8న పరిష్కారం, 9న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ, అదే రోజున 3 గంటల తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని తెలిపారు. మొదటి దశకు ఈ నెల 11 వ తేదీన, 2వ దశకు 14వ తేదీన, 3 వ దశకు 17వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వంటి గంట వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 11, 14, 17 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటల తరువాత పటిష్ట బందోబస్తు మధ్య ఓట్లు లెక్కింపు కార్యక్రమం చేపడతామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ 3 దశల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్, లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**-రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి..**

**-ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలి**

**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-తూకం విధానం, గన్నీ సంచుల లభ్యతపై ఆరా..**

కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



కాటారం మండలంలోని కొత్తపల్లి, చింతకాని, రేగులగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అకస్మికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా అనే అంశంపై ప్రత్యేకంగా ఆరాతీశారు. తూకం విధానం, తేమ కొలిచే పరికరాల పనితీరు, ధాన్యం నిల్వ సదుపాయాలు, గన్నీ సంచుల లభ్యత వంటి అంశాలను సమీక్షి ంచారు.అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలన్నారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, కాటారం తహసీల్దార్ ఏ.నాగరాజు, వ్యవసాయ అధికారులు, పిఏసిఎస్ సిఈఓ ఎర్ల సతీష్, సిబ్బంది, పాల్గొన్నారు.

## నామినేషన్‌ల స్వీకరణకు సర్వం సిద్ధం

**-నామినేషన్‌ల స్వీకరణపై సమన్వయ సమావేశం**



కాటారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడవ విడత పంచాయతీ నామినేషన్‌ల ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు, పంచాయతీ కార్యదర్శులకు నామినేషన్‌ల స్వీకరణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. కాగా నామినేషన్‌ల స్వీకరణకు సంబంధి ంచిన మెటీరియల్‌లను డిస్ట్రిబ్యూషన్ చేశారు. సమావేశంలో ఎంపీడిఓ.



## సైబర్ మోసాల పట్ల అప్రమత్తతే అయుధం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**-"ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్ ఆవిష్కరణ**

**-జిల్లాలో 42రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో



సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ ్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మార్గదర్శకత్వంలో రూపొందించిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థులందరితో సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు రూ. 2 వేల కోట్లు సైబర్ మోసాల రూపంలో నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి నివారణ ప్రజల్లో అవగాహన పెంపునే ప్రధాన మార్గమని తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపు ద్వారా తమ కుటుంబాలు, పరిసరాల్లోని ప్రజలను కూడా అప్రమత్తం చేయగలరని పేర్కొన్నారు.అలాగే లోన్ యాప్స్, ఆన్‌లైన్



లింక్స్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్, ఫ్రాడ్ కాల్స్, ఓటిపి స్కామ్స్, డిజిటల్ అరెస్ట్, వాట్సప్/ట్విట్టర్ లింక్స్, ఆన్‌లైన్ స్క్రాచ్ కార్డ్స్, ఏపికె ఫైల్స్ వంటి పద్ధతుల ద్వారా నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని, అలాగే ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు చేయగలిగితే సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సత్యనారాయణ, టౌన్ సీఐ నరేష్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**-20లీటర్ల నాటు సారాయి, 20కిలో చక్కెర, 900లీటర్ల పానకం ధ్వంసం**

**-కొర్లకుంట, మాదారం, దొబ్బలపాడు గ్రామాల్లో దాడులు**

**-ఇద్దరు నాటు సారాయి నిర్వాహకుల అరెస్ట్**

**-వివరాలు వెల్లడించిన ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్య**

మహాముత్తారం, డిసెంబర్ 2, ప్రభాతవార్త



నాటు సారాయి నిర్మూలనలో భాగంగా వరంగల్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎక్సైజ్ అధికారి వి.శ్రీనివాస్‌ల ఆదేశాల మేరకు మహాముత్తారం మండలంలోని కొర్లకుంట, మాదారం, దొబ్బలపాడు గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావరాలపై మంగళవారం దాడులు నిర్వహించిన కాటారం ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ బి.కిష్టయ్య తెలిపారు. దాడుల్లో మూడు కేసులను నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 20లీటర్ల నాటు సారాయి,, 20కిలో చక్కెరను స్వాధీనం చేసుకోవడంతో పాటు 900లీటర్ల చక్కెర పానకంను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామాల్లో నాటు సారాయి అనర్థాలపై ప్రజలకు అవగాహనా కలిగించి, వాటిని తయారు చేసినా, కలిగి ఉన్నా, రవాణా చేసిన, అమ్మినా చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ కిష్టయ్యతో పాటు హెడ్ కానిస్టేబుల్స్ రాంచందర్, కానిస్టేబుళ్లు వెంకట రాజు, విమల, రామకృష్ణ పాల్గొన్నట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

చిట్యాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



చిట్యాల మండల కేంద్రానికి చెందిన కోడెల సమ్మయ్య, కల్వచర్ల కృష్ణమూర్తి లు అనారోగ్యముతో సోమవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.

# పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే**

**పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నర్సంపేటలో పెండింగ్‌లో ఉన్నటువంటి పనులపై సమీక్ష చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులపైన సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో రివ్యూ చేయాలని,నర్సంపేట నియోజవర్గ రైతులకు మెంథ తుపాన్‌తో భారీగా నష్టపోయారు.సైనిక్ స్కూల్‌తోపాలు ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలు ఏర్పాటు నర్సంపేట నియోజక వర్గంలో అన్ని మండల గురుకుల పాఠాశాలకు నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టాలన్నారు.మెడికల్ కాలేజీ 183 కోట్లతో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుతో శంకుస్థాపన చేశాము.నర్సంపేట నియోజకవర్గంలో 179 గ్రామాలలో బిట్ రోడ్ల నిర్మాణం చేశామన్నారు.అమీనబాద్ గ్రామంలో అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీనే అన్నారు.నష్టపోయిన నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేయాలని,7 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అబివృద్ధి పనులు కుంటుపడినవి, నర్సంపేట నడిబొడ్డున ఉన్న 5 కోట్ల ఆడిటోరియంలో పనులు నిలిచి పోయాయి. నర్సంపేట అభివృద్ధి కి అన్ని శంకు స్థాపనలే తప్ప ప్రారంభలు లేవన్నారు.ముఖ్యమంత్రితో సన్నితం కలసి మంచి శుభం, మీ కోసం కాదు నర్సంపేట అభివృద్ధి కోసం నిధులు పెట్టూ,15 వేల మంది రైతుల కోసం 154 రకాల పైలెట్ ప్రాజెక్ట్ పెడితే అది మీ ఎమ్మెల్యే కంప్లైంట్ చేసి ఆపాడు.గోదావరి జలాలతో పాకాల మాదన్నపేట రంగయ్య చెరువు నింపాను,పాకాల కాల్వల కోసం 160 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసాను,మాదన్నపేట చెరువును మినీ ట్యాంక్ బండ్ కోసం కెసిఆర్ ప్రభుత్వం నిధులు ఇస్తే కేవలం మట్టి పనులు మాత్రమే చేసి బిల్లులు ఎత్తుకున్నాడు.విద్య విషయంలో సైనిక స్కూల్‌తో పాటు అన్ని మండలాలు గురుకులాలు తెచ్చాను వాటికి స్వొంత బిల్డింగ్ మంజూరి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి,మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి,బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు,మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్,రావులసతీష్,పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

**నర్సంపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త**



పట్టణంలోని సత్తు అశోక్ సతీమణి సత్తు రాణి అనారోగ్యంతో మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం మృతురాలి ప్రార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో పాటు రాష్ట్ర రైతు సమన్వయ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి,నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్,పట్టణ ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం,గాందె చంద్రమోళి,పట్టణ నాయకులు తోట సుదర్శన్,మద్దెల సాంబయ్య, ఓదెల గోవర్ధన్, పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు దేవోజు హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త**



చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్ నగర్ కాలనీలో మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయం అందించారు కాలనీకి చెందిన మీస నర్సయ్య గుండె పోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి,మాజీ సర్పంచ్ కుండే మల్లయ్యతో కలిసి కాలనీకి చేరుకొని మృత దేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం చైతన్య రెడ్డి 5000 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్నికల ఇంచార్జి జున్నుతుల మహేందర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుస్మా నరేందర్,మండల కార్యదర్శి సాధు నర్సింగరావు,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్మెట సాంబయ్య,నాయకులు పసునూరి యాకోబు,పందిర్ల రాజేందర్,సింగిరెడ్డి అనిల్,సాధు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**దుగ్గొండి,డిసెంబర్2,ప్రభాతవార్త**

మండలంలోని మందపల్లి కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట ఏడిఏ దేవేందర్ రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన సరుకుకు ధర ఉంటుందన్నారు.ప్రైవేట్ వ్యాపారస్తుల వద్దకు వెళ్ళి సరుకులను అమ్మితే తూకంలో మోసం ఉంటుందన్నారు.నాణ్యమైన వరిధాన్యాలకు ఏ గ్రేడ్‌కు రూ.2389,సాధారణ రకముకు రూ.2369లు ఉంటుంది అన్నారు.గ్రామీణప్రాంత రైతులు దూరప్రాంతాలకు వెళ్ళి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ భారతి, సిబ్బంది రంగు వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయుడిని పరామర్శించిన రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్

**నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సీనియర్ పాత్రికేయులు ఆకారపు మల్లేశం మాతృమూర్తి ఆకారపు లక్షి ‌ ్మ నర్సమ్మ ఇటీవల మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ దివంగత లక్షీ ్మనరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మల్లేశంతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడు ఆ కుటుంబానికి బాధను భరించగల ధైర్యం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్, రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ చిర్ర రాజు, బీసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ డా,సంఘాని మల్లేశ్వర్, రాష్ట్ర కార్యదర్శి బీమగాని యాదగిరి గౌడ్, బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు,,బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్లు బోనగాని యాదగిరి గౌడ్, షైన్ కుమార్ యాదవ్, జిల్లా బీసీ యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, బీసీ జెఏసి వైస్ చైర్మన్లు ఓర్సు సాంబయ్యతదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**చెన్నారావుపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండలంలో స్థానిక ఎన్నికల స్థానిక ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమవుతున్నట్లు ఎంపీడీవో వెంకటసాయి శివానంద్ తెలిపారు.ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు వేయవచ్చున్నారు.ఈనెల 3 నుండి 5వరకు నామినేషన్ల స్వీకరణ,6న నామినేషన్ల పరిశీలన,7న నామినేషన్ల అప్పీల్ల స్వీకరణ, 8న అభ్యంతరాలపై నిర్ణయం.9న మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ.అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు.అలాగే ఈ నెల 17న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ఓటింగ్ అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు.

**-మండలంలో 10 నామినేషన్ కేంద్రాల ఏర్పాటు...**

కాగా గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కోసం మండలంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.చెన్నారావుపేట కేంద్రంలో చెన్నారావుపేట,జోజిపేట,నారాయణ తండా,అక్కల్చెడ అలాగే ఖాదర్ పేటలో ఖాదర్ పేట,తిమ్మరాయినిపహాడ్,గొల్లపల్లి,అమీనాబాద్‌లో అమీనాబాద్, పత్తినాయక్ తండ, సూర్యాపేట తండా, గొల్లభామ తండా, జల్లిలో శంకరం తండా, బాపునగర్, లింగగిరి లో లింగగిరి ,తోపనగడ్డ తండా, కంది గడ్డ తండా, బోజెర్వులో బోజెరువు,పుల్లయ్య బోడుతండ,పాపయ్య పేటలో పాపయ్యపేట,అమృతండా,ధర్మ తండా,ఉప్పరపల్లి లో ఉప్పరపల్లి,జీడిగడ్డ తండా,కోనాపురంలో కోనాపురం,లింగాపురం కాల్ నాయక్ తండ,అలాగే ఎల్లయ్యగూడెంలో ఎల్లాయిగూడెం,బోడ మాణిక్య తండా, చెరువుకొమ్ముతండ,16 చింతల తండా గ్రామాల వారీగా నామినేషన్లు వేయాల్సి ఉంటుందన్నారు.

## డీసీసీ అధ్యక్షుడి గా నియామకపత్రం అందుకున్న బట్టు కర్ణాకర్

**భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:**



హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షలు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కి ముఖ్య అతిధులుగా సీఎం రేవంత్ రెడ్డి , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ హాజరై కొత్తగా నియమితులైన జయశంకర్ భూపాలపల్లి డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ కు అధికారికంగా నియామకపత్రాన్ని అంధజేశారు.. ఈ సందర్బంగా బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొంటూ ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిజేశారు. పీసీసీ జనరల్ సెక్రేటరీ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొన్నారు.

# మై సెల్ఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిధిలోని 40 ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కెరియర్ గైడెన్స్ పై ఒక్క రోజు ఓరియంటేషన్ నిర్వ హించడం జరిగింది. ఈ కార్య క్రమంలో భాగంగా మై సెల్ఫ్ అనే ఈవెంట్ జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.





**విద్యార్థుల జీవితాలలో కీలక మార్పుకు నాంది.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కెరీర్ ఎంపికలో స్పష్టత, దిశానిర్దేశం ఎంతో ముఖ్యం అని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం 30 ప్రత్యేక సెషన్ల ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించ నున్నట్లు వివరించారు.ప్రతి సెషన్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొం దించడం, భవిష్యత్ లక్ష్య నిర్ధారణ, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యావ కాశాలు, పోటీ పరీక్షల అవగాహన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించనుందని తెలిపారు.ఈ సెషన్లను ఉపాధ్యాయులు సమర్థవంతంగా సమన్వయం చేసి, ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమం నుండి గరిష్ట ప్రయోజనం పొందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

**మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయిన ఈ కార్యక్రమ లక్ష్యం నెరవేరినట్టే.**

**శ్రీలక్ష్మి రెడ్డి,కీస్టోన్ పాఠశాలల ఫౌండర్**

కీస్టోన్ పాఠశాలల ఫౌండర్ శ్రీలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... ములుగు వంటి మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత క్రియాశీలకమని,ఈ కార్యక్రమం ద్వారా ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయినా విజయం సాధించినట్టేనని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్సహించాలని తెలిపారు.అదేవిధంగా,విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, స్కాలర్షిప్‌లు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అని సూచించారు.ఈ కార్య క్రమంలో భాగంగా మంచి ప్రతిభ కనపరచిన 5 గురు విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసే వరకు స్కాలర్షిప్ అందచేస్తామని తెలియచేశారు.

**ప్రతి పాఠశాలలో సమగ్రత వాతావరణం ఏర్పడిన చర్యలు చేపట్టాలి**

**సిద్ధార్థ రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి.**

జిల్లా విద్యాశాఖాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు పొందే అవగాహన పాఠశాలలస్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడేలా అమలుకావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో సమగ్ర కెరీర్ గైడెన్స్ వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, ఏ స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు

**జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపిఎస్.**

**గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులు ఇబ్బంది పడకూడదని సూచన.**

**రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు.**







**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం మహా జాతర కోసం వచ్చే భక్తులు ముందుగా జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించుకుంటారని,ఆ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను, ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అన్నారు. నూతన రహదారుల ఏర్పాట్ల విషయమై, రోడ్డు విస్తరణ పనుల విషయమై అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్ నాయక్, ములుగు సిఐ సురేష్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## చల్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్ గా మేకల రాధా సుదర్శన్

గోవిందరావుపేట ప్రభాతవార్త



డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ చొరవతో సాధ్యంమండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన చల్వాయి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికల రాధా సుదర్శన్ ఎన్నిక లాంచనప్రాయం అయింది. ఈ గ్రామపంచాయతీ నుండి సుమారు 8 మంది వరకు సర్పంచ్ పదవి పోటీలో ఉండగా డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ తన సొంత గ్రామం కావడంతో గత మూడు రోజులుగా తను పార్టీలతో సమావేశం నిర్వహించి ఇతర పార్టీల నాయకులను ఒప్పించి కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ పదవి లభించేలా వ్యవహరించారు. 14 వార్డులకు కాను ఏడు వార్డులు కాంగ్రెస్ పార్టీకి నాలుగు వార్డులు బి ఆర్ ఎస్ కు మూడు వార్డులు బిజెపి పార్టీ ఉండేలా చర్చల ద్వారా సఫలీకృతం చేశారు. మేకల రాధా భర్త అయినా సుదర్శన్ గతంలో 2006 నుండి 2011 వరకు చల్వాయి గ్రామ సర్పంచ్ పనిచేశారు. తన భర్త సుదర్శన్ పరిపాలన అనుభవంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని రాధ తెలిపారు. కాగా తన సొంత గ్రామాన్ని ఏకగ్రీవం చేసుకొనడంలో పైడాకుల అశోక్ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా అశోకుని అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

# ములుగు వార్త

## నేడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లా బండారుపల్లి రోడ్డు గిరిజన భవన్ లో ఉదయం 10.00 గంటలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించబడును. అందుచేత ములుగు జిల్లాలోని దివ్యాంగులందరు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవన్ని విజయవంతం చెయ్యవలసినధిగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## కల్లు గీత కార్మికుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తాం

**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్.**



**ములుగు బ్యూరో ప్రభాత వార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలు చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఇటీవల సూర్యాపేట లో జరిగిన కేజీ కేస్ రాష్ట్ర మహాసభలో నూతనంగా ఎంపికైన అనంతరం మహమ్మద్ గౌస్ పల్లి తాటి వనంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం జరిగిన సమావేశంలో రవి గౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆన్నారు. రెండు సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు కల్లుగీత కార్మికుల సమస్యల పైన కనీసం సమీక్ష కూడా చేయక కపోవడం చాలా బాధకరమని అన్నారు.ఈ రెండు సంవత్సరాల కాలంలో 550 కి పైగా తాటి చెట్ల పైన నుండి పడిన బాధితులకు 13 కోట్ల రూపాయలు ఎక్స్రేషియాలు మరియు తాడి కార్పొరేషన్ చెక్కులు ఇప్పటివరకు ఇవ్వక పోవడం శోచనీయమన్నారు .50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి గీత వృత్తి పింఛను ఇవ్వాల్సి ఉండగా రెండు సంవత్సరాలు దాటినా కూడాపింఛన్ సైట్ ఓపెన్ చేయక పోవడం వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,.జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామని హామీ ఇచ్చినా కూడా. ఇప్పటికీ అమలు చేయలేదన్నారు ఏజెన్సీ ఏరియా లపై గత ప్రభుత్వంలో మాట్లాడిన ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే సమీక్ష చేయాలనీ అలాగే 560 జీవో ప్రకారం అన్ని సొసైటీలకు 10 ఎకరాల భూమి తాటి చెట్ల పథకం కోసం కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు,. ఇప్పటికైనా కల్లుగీత వృత్తి సమస్యలపై ముఖ్యమంత్రి సమీక్ష జరిపి సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని లేనిచో పోరాటాలు తప్పవని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు సత్యనారాయణ గౌడ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు తిర్రి సంపత్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# డిసిసి అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న పైడాకుల

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలన్న

ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్

కులమత బేధాలు లేకుండా కష్టపడే కార్యకర్తలను గుర్తించాలని సూచన.

పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చే నియామక పత్రం అందుకున్న అశోక్.

రెండవ సారి ములుగు డీసీసీ అధ్యక్షులు గా పైడకుల అశోక్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.:** డిసెంబర్ 02 వ తారీకు అనగా మంగళవారం రోజున హైదరాబాద్ లోని గాంధీ భవన్ వద్ద ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే పిలుపు మేరకు టిపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతులు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి నియామక పత్రం స్వీకరించిన డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్. ఈ సందర్భంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ... నాపైన నమ్మకంతో మరోకసారి అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి, మా ఆడబిడ్డ రాష్ట్ర మంత్రి సీతక్క కి, పీసీసీ అధ్యక్షులు, ఎవెమ్మెల్సి మహేశన్న కి, ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీనీ నా కుటుంబంగా భావించి సీనియర్ ,జూనియర్ అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని పోతూ, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తూ జిల్లాలోని 10 మండలాలు, 174 గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండా ను ఎగరేస్తమని ధీమా వ్యక్తపరిచారు.

# మళ్లీ వైద్యం కొనసాగిస్తున్న నకిలీ వైద్యుడు

## చర్యలు చేపట్టాలని బాధితుల డిమాండ్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని దుంపెల్లి గూడెం గ్రామానికి చెందిన నకిలీ వైద్యుడు తిరిగి వైద్య సేవలను ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలుపు తున్నారు. గతంలో వచ్చేరాని వైద్యంతో సెలైన్ తో పాటు ఇంజక్షన్ ఇచ్చి మహిళ మృతికి కారణం కావడంతో గ్రామంలో పెద్ద రసాభాసా జరిగింది. ఈ విషయంలో అప్పటి జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య విచారణ జరిపి బోర్డు తొలగించి, వైద్య సేవలు నిలిపివేయాలని హెచ్చ రించడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ లో సైతం సంబంధిత నకిలీ వైద్యుని పై బాధితులు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. కొన్ని నెలలు గడవడంతో సమస్య మరుగున పడిందనుకున్న వైద్యుడు తిరిగి వైద్య సేవలను ప్రారంభించాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ నకిలీ వైద్యుని చేతిలో మరో మృత సంఘటన జరగకముందే జిల్లా వైద్యాధికారి స్పందించి ప్రజా విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని విచారణ జరపాలని తిరిగి ముగించాలని కోరుతున్నారు. అంతేకాక మండల వ్యాప్తంగా మరికొంతమంది డాక్టర్ అని ఇంటి ముందు బోర్డులు పెట్టుకొని వైద్యం చేస్తూ ప్రజా జీవనంతో ఆటలు ఆడుతున్నారని, ప్రజలు పేర్కొంటున్నారు. ఈ డాక్టర్లు పరీక్షల కోసం అనుమతి లేని ల్యాబ్ లకు పరీక్షలకు పంపుతూ ఫీజులు రాయితీ పొందుతూ అక్రమార్జన చేస్తున్నారు. ల్యాబ్ వాళ్లు ఇచ్చే బహుమతులకు పార్టీలకు వెళుతూ సంపాదని లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నారు. అంతేకాక మరికొందరు జిల్లా కేంద్రాల నుండి మార్కెట్ మందులను డబ్బాలు డబ్బాలుగా తెచ్చి ఇంట్లో ఉంచుకొని ఇంజక్షన్ తో పాటు మందులు ఇస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడి అంతస్తుల మీద అంతస్తులు నిర్మించు కుంటూ ప్రజల ఆరోగ్యాన్ని బలి పెడుతూ ఆర్థికంగా బలపడుతున్నారు. వీరిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే పరిస్థితి ఇలా తయారైందని సామాన్య ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వీరి లీడర్ ప్రతినెలా ప్రతి సంవత్సరం సంబంధిత శాఖ అధికారులకు మామూలు ముట్ట చెప్పడం వల్ల వీరి వైద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా వైద్యశాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి దొరికిన వారిపై పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు చేపట్టాలని బాధితులు ప్రజలు కోరుకుంటున్నారు

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత విస్తృత ప్రచారం



ప్రభాతవార్త ఏటూరు నాగారం డిసెంబర్ 2:



బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు వీధుల్లో సర్పంచ్ అభ్యర్థి కాకుల మర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు, 3 వార్డు 9వ వార్డు సభ్యులు బట్టు మానస గోపి ,పర్వతాలు ఎల్లయ్య తో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాకులమర్రి శ్రీలతను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు . ఈ సందర్భంగా బి ఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజల స్పందన చూస్తుంటే సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత భారీ మెజార్టీతో సునాయాసంగా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కాకుల మరి ప్రదీప్ రావు కూనూర్ అశోక్, ఎండి వలీ బాబా, కోనేరు నాగేష్ ,తాడూరి రఘు ,తూరం పద్మ, ప్రమీల లలిత సఫియా సర్దార్ పాషా వెంకట్రావు నరసయ్య కుమ్మరి చంద్రబాబు గండేపల్లి నరసయ్య బాస పుల్లయ్య బాలకృష్ణ బాసాని శేఖర్ బట్టు గోపి పర్వతాలు ఎల్లయ్య జాడి భోజరాజు యలవర్తి శ్రీనివాసరావు గుండారపు శీను గుండారపు రాజు తాండ్ర విజయ్ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు కార్యకర్తలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అన్యాయం జరిగిన వారికి అండగా బీఆర్ఎస్

## లీగల్ సెల్‌మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ రావుతెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల కృషి మరవలేనిది ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

**డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** కేసీఆర్ దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర అనే అంశంపై మంగళవారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో న్యాయవాదులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ, బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని నాడు న్యాయవాదులు ముందుండి కొట్లాడారు. ఉద్యమ స్ఫూర్తితోనే రానున్న 3 ఏళ్లు బీఆర్ఎస్‌కు అండగా న్యాయవాదులు ఉండాలి అని అన్నారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పోరాటం గొప్పది అని అన్నారు. గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ శ్రేణులపై నమోదవుతున్న తప్పుడు కేసులను కోర్టుల్లో వాదించి, గెలిచి.... కాంగ్రెస్ కుట్రలను ఛేదిస్తున్నారు. ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణను పెంచుతున్నారు. లగచర్ల రైతులు, ఫార్మా రైతులు, ట్రిపుల్ ఆర్ బాధితులు, హైడ్రా బాధితులు, తెలంగాణలో కాంగ్రెస్ ఏ వర్గానికి అన్యాయం చేసిన వారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల బీఆర్ఎస్ లీగల్ సెల్ గౌరవ అధ్యక్షులు సహోదర్ రెడ్డి, జనార్ధన్ గౌడ్, శ్యామ్ సుందర్, లీగల సెల్ బాధ్యులు శివ రాజ్, నాయిని రవి, శ్రీరామ్ కిరణ్, అంజయ్య గౌడ్, వసంత్ యాదవ్, వేణు పటేల్, అరుణ, రంజిత్,పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం వార్త

# డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.

## వరంగల్ 2 డిపో డి.యం యం .రవిచందర్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లా పరిధిలో నేడు జరిగే డయల్ యువర్ డి.యం. టి జి ఆర్ టి సి డయల్ యువర్ ఆర్టీసీ కార్యక్రమం దిగ్విజయంం చేయాలని వరంగల్ 2 డిపో ఆర్టీసీ డిఎం యం. రవిచందర్ కోరారు. మధ్యాహ్నం 12:00 గంటల నుండి 01:00 గంట వరకు టి జి ఆర్ టి సి వరంగల్ 2 డిపో నందు డయల్ యువర్ ఆర్. టి. సి. డి.యం. కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని .ములుగు జిల్లా పరిధిలో ని ప్రయాణికులు 7382425150 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యల ను టి జి ఆర్ టి సి, వరంగల్ 2 డిపో డీఎం కు సలహాలు సూచనలు సమస్యలను తెలియజేయవచ్చునని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ యం. రవిచందర్ తెలియజేశారు

# జాతీయస్థాయి కోకో క్రీడలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థి

ప్రభాతవార్త ఏటూరు నాగారం డిసెంబర్ 2:




ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ హై స్కూల్ లో 8 వ తరగతి చదువుతున్న సిహెచ్ మాసయ్య రాష్ట్రస్థాయి కోకో క్రీడల్లో ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యాడు, ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి కోకో క్రీడల్లో 17 సంవత్సరాల విభాగంలో పతంగి భువనగిరి జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో నవంబర్ 23, 24, 25, తేదీల్లో నిర్వహించిన క్రీడల్లో ,సిహెచ్ మాసయ్య ఉమ్మడి వరంగల్ జిల్లా తరఫున ఆడి అత్యంత ప్రతిభ కనబరిచినందుకుగాను సిహెచ్ మాసయ్య ను సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు ప్రభుత్వ టీ డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు ఈసం రమేష్ తెలిపారు ,తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున ఎస్జీఎఫ్ఐ నేషనల్ లెవెల్ లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అయోధ్యలో జాతీయస్థాయి కోకో పోటీల్లో పాల్గొన నున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ , పిడి వెంకటేష్, పిటి రమేష్ ,డిప్యూటీ వార్డెన్ నరసింహారావు ,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిహెచ్ మాసయ్యను అభినందించారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దు.

## పసర ఎస్.ఐ అచ్చ కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని పసర ఎస్ ఐ అచ్చ కమలాకర్ అన్నారు. మంగళవారం స్టేషన్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చగొట్టె వ్యాఖ్యలు, పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బ తినేలా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసిన నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్ ను కూడా బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాల్లోఎవరైనా గుడుంబా కాసినా, బెల్ట్ షాపులు నిర్వహించిన వారిపైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# ఆర్టీసికి చెల్లించాల్సిన 2,072 కోట్ల డబ్బులు ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి

### ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్

డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీల హామీలలో భాగంగా మహాలక్ష్మి పథకం ఆర్టీసిలో అమలు పరచి, జీరో టికెట్లకు గాను ప్రతి నెల 350 కోట్లు ఆర్టీసికి చెల్లిస్తామని హామీ ఇచ్చి అరకొర నిధులను విడుదల చేస్తూ ప్రతినెల ఆర్టీసికి ఇచ్చే డబ్బులలో కోత పెడుతూ మూలిగే నక్క పైన తాటికాయ పడ్డట్టుగా ఆర్టీసిని ఆర్థికంగా కుంగదీస్తూ మరింత అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందని ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్న అన్నారు. మహాలక్ష్మి పథకం 2 సంవత్సరాలుగా ఆర్టీసిలో విజయవంతంగా అమలు జరుగుతోందని, ఆర్టీసికి చెల్లించాల్సిన సొమ్ము సుమారు 2,072 కోట్లు ఇవ్వకుండా, ఆ భారాన్ని ఆర్టీసి మీదనే ప్రభుత్వం రుద్ది చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు. అందువలన ఆర్టీసి ఉద్యోగులకు చెల్లించాల్సిన 2017 వేతన సవరణ బకాయిలు, అలాగే 2021 మరియు 2025 వేతన సవరణలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఆర్టీసికి బకాయి పడ్డ డబ్బులను వెంటనే విడుదల చేసి ఇచ్చిన మాట నిలుపుకోవాలని కోరారు. ఆర్టీసి సంస్థకు 8,700 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 6,620 కోట్లే విడుదల చేసి మొత్తం చెల్లించినట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం అమలు సజావుగా అవుతున్నదని సంబరాలు చేసుకుంటున్న ప్రభుత్వం ఇందుకు అవసరమయ్యే బస్సులను సమకూర్చడంలో గాని, సిబ్బందిని నియమించడంలో గాని, ఈ పథకం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను నివారించడంలో గాని పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ఆర్టీసిలో రిటైర్ అయిన ఉద్యోగులు క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీలో పొదుపు చేసుకున్న మొత్తాలకు చెల్లించాల్సిన వడ్డీ 15 నెలలుగా చెల్లించకపోవడం వలన కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసిపై సవతి ప్రేమను విడనాడి తక్షణమే 2,072 కోట్ల రూపాయలను విడుదల చేసి ఆర్టీసికి చెల్లించి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని . చాటుకోవాలన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంరక్తదాన శిబిరంలో పాల్గొన్న న్యాయవాదులు

డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:రక్త దానంతో ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని, తలసేమియా, హిమోఫీలియా లాంటి రోగులకు రక్త దానం ఎంతో మేలు చేస్తుందని, రక్త దానం చేయండి ప్రాణాలు కాపాడండని న్యాయవాదులకు వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస సుధీర్ ప్రసంగిస్తూరక్తం కొరత తీవ్రంగా పెరుగుతున్న తరుణంలోథలసీమియా పిల్లలు,అత్యవసర శస్త్రచికిత్సలు,క్యాన్సర్, ప్రమాద బాధితులుప్రాణాలు చేతిలో పెట్టుకొని రక్తానికై ఎదురు చూస్తున్నారని,మన దేహం నుంచి వెలువడే ఒక యూనిట్ రక్తం మూడు ప్రాణాలకు వెలుగునిస్తుందని రక్తం ఇవ్వండం ప్రాణాన్ని నిలబెట్టడం మనిషితనమని, మానవత్వానికి ప్రతీకని అన్నారు. ప్రతివారు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సాయి కుమార్, న్యాయమూర్తులు క్షమా దేశ్ పాండే, రామలింగం, నారాయణ బాబు, ఉషా క్రాంతి, పూజ, నందికొండ రితిక, హారిక, వెంకట చంద్ర ప్రసన్న, వరంగల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ప్రధాన కార్యదర్శి డి. రమాకాంత్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, హనుమకొండ బార్ మహిళా సంయుక్త కార్యదర్శి, కోశాధికారి సిరిమల్ల అరుణ, వరంగల్, హనుమకొండ గ్రంథాలయ కార్యదర్శులు గుండ కిషోర్, వెంకట్, సీనియర్ ఇ.సి మెంబర్ ఇజ్జగిరి సురేష్, మహిళా సీనియర్ ఇ.సి కళకోట్ల నిర్మల జ్యోతి, ఇ.సీ సభ్యులు మర్రి రాజు, జాటోతు రవి, తోట అరుణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హన్మకొండ శాఖ పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె కిషన్ రావు, బ్లడ్ డోనర్ మోటివేటర్ గంధసిరి శ్రీనివాస్, మడిపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన 60 మంది న్యాయవాదులకు ప్రతి సభ్యునికి పండ్లు పంపిణీ చేసి సర్టిఫికేట్లు ఇచ్చి అభినందనలు తెలిపారు. రక్తంతో ప్రాణాలను కాపాడే ఈ సేవలో పాల్గొన్న అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## ధర్మసాగర్ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా మాచర్ల జ్యోతి నామినేషన్



ధర్మసాగర్ డిసెంబర్(ప్రభాతవార్త)

ధర్మసాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ తరఫున మాచర్ల జ్యోతి మంగళవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక నేతలు గ్రామ పెద్దలు మహిళా సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నామినేషన్ సందర్భంగా మాచర్ల జ్యోతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పారదర్శక పాలన శుద్ధి నీరు రహదారులు వీధి దీపాలు డ్రైనేజీ సమస్యలు తీరుస్తానని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కోచింగ్ ముఖ్యంగా యువతకు స్వయం ఉపాధి కల్పించి చెడ్డ అలవాట్లకు మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండేలా చర్యలు చేపడతానని గ్రామంలోని పేద విద్యార్థులకు చదువులకు పుస్తకాలకు సహాయం దుస్తులు మహిళల శక్తివికాసం స్వయం ఉపాధి వృద్ధులు వితంతువులు మానసిక వికలాంగులకు అనాథలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చేయూత మా ప్రధాన లక్ష్యాలు అని ప్రజల ఆశీర్వాదంతో ధర్మసాగర్‌ను అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేలా నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఆమెకు మద్దతు తెలుపుతూ అభినందనలు తెలిపారు.నాయకులు ఆమె విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బయో మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన ఎమ్మెల్యే,నాగరాజు,మేయర్ సుధారాణి

కాజిపేట్ డిసెంబర్2(ప్రభాతవార్త)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ రాంపూర్ మున్సిపల్ డంపింగ్ యార్డ్ సమీపంలో నూతనంగా బయో మైనింగ్ ప్రాజెక్టును మేయర్,గుండు.సుధారాణి,కమిషనర్,చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి,కే.ఆర్.నాగరాజు ప్రారంభించారు.త్వరలోనే మడికొండ డంపింగ్ యార్డ్ సమస్య శాశ్వతంగా,పరిష్కరించబడుతుందని,ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా డంపింగ్ యార్డ్ సమస్యపై సీఎం తో మాట్లాడాను,డంపింగ్ యార్డ్ వల్ల ఫామ్ అయ్యే ఫాగ్ తో ప్రమాదాలు,జరుగుతున్నాయని,డంపింగ్ యార్డ్ సమస్య గుది బండగా మారిందని, త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాల అభివృద్ధికి 1/3 నిధులు కేటాయించాలని,విలీన గ్రామాలు వేగంగా వ్యాప్తి అవుతూ అభివృద్ధి చెందుతున్నాయని, విలీన గ్రామాల నుండి అధికంగా రెవెన్యూ, క్యాంపు డ్యూటీ మున్సిపల్ కార్పొరేషన్ కు వస్తుందని, వెళ్లిన గ్రామాల అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తే ఊరుకోనని, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారుహైదరాబాద్ హైడ్రా మాదిరిగానే వరంగల్లో హైడ్రా తీసుకువస్తే ఆక్రమణకు గురైన చెరువులు,నాళాలు తొలగిపోయి వరంగల్ నగరం సేఫ్ గా ఉంటుందని,హైడ్రా తీసుకురావాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.హైడ్రాపై కొంతమంది నేతలు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మలేదని,అసత్య ప్రచారాలు చేసే వారి ఓటు ద్వారా బుద్ధి చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఆటంకంగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,కేఆర్.దిలీప్ రాజ్, మెట్టుగుట్ట ఆలయ చైర్మన్,పైడిపాల.రఘు చందర్,మండల పార్టీ అధ్యక్షుడు,సారంపల్లి. శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు, వనక్కల. నాగరాజు, నాయకులు, కార్యకర్తలు,మడికొండ గ్రామస్తులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు వరంగల్ 2 డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

డిసెంబర్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



వీ3 12 2025 బుధవారం మధ్యాహ్నం 12.00 గంటల నుండి 1.00 గంట వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా హనువ ుకొండ నుండి ములుగు, పస్రా, తాడ్వాయి, ఏటూర్ నాగారం, మంగపేట మరియు హన్మకొండ నుండి హైదరాబాద్ రూట్ లో ప్రయాణించే ప్రజలు ప్రయాణికులు బస్సు సర్వీసులపై తమ యొక్క సలహాలను, సూచనలను 7382425150 నెంబర్ కు డయల్ చేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ యం. రవిచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ధర్మసాగర్ 8వ వార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొలిపాక శారద



ధర్మసాగర్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త):

ధర్మసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 8వార్డ్ అభ్యర్థిగా కొలిపాక శారద భర్త రవి మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రిటర్నింగ్ అధికారికి నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 8వ వార్డ్ అభ్యర్థి శారద మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని ప్రజలకు మేధావులకు అభ్యుదయ వాదులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు మాజీ ప్రజా ప్రతినిధులకు సంఘసంస్కర్తలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ల ఆధారంగా గ్రామానికి సేవ చేయడానికి ఇచ్చిన ఈ అవకాశాన్ని బట్టి మొదటగా వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోనీ పారిశుధ్య నీటి సరఫరా సమస్యలను కాలనీలల్లోని సీసీ రోడ్ల పునరుద్ధరణకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే ఆర్థిక సదుపాయాలను అందిపుచ్చుకొని నా సాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి నిమిత్తం అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. 8వ వార్డ్ కాలనీవాసులు మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే కాలనీ అభివృద్ధిలో భాగస్తులురాలను అవుతానని అన్నారు.

## మతసామరస్యతకు ప్రతీక మాజీ డిప్యూటీ మేయర్ కాజా సిరాజుద్దీన్

డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: హనుమకొండ గుడిబండల్ గుడిలో మత సామరస్యతకు అతీతంగా ముస్లిం సోదరుడు మాజీ డిప్యూటీ మేయర్ కాజా సిరారుద్దీన్ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది అయ్యప్ప భక్తులకు మహా అన్నదానం నిర్వహించి స్వయంగా అయ్యప్ప స్వాములకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు దేవులపల్లి ప్రదీప్, రాజబోయిన అశోక్, చాగంటి రమేష్, ముద్దు ప్రేమ్ కుమార్. గోపిరెడ్డి గోపి, నవీన్, స్టాలిన్, నాగరాజ్, పద్మాకర్, సుమన్. సురేష్, గరిగే రాజేందర్, కళాబృందం జెన్ని గురుస్వామి, చైతన్య రామచందర్, కోకిల తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంరక్షణ భద్రతే షీ టీం లక్ష్యం

## వరంగల్ క్రైమ్ ఎ.సి.పి సదయ్య

వరంగల్ క్రైం డిసెంబర్ 2 ప్రభాతవార్త

మహిళల సంరక్షణ భద్రతే షీ టీం లక్ష్యమని వరంగల్ క్రైమ్ ఎ.సి.పి సదయ్య అన్నారు. మంగళవారం హన్మకొండలోని కాకతీయ యూనివర్సిటీ కాలేజీలో మహిళా భద్రత, టీ సేఫ్ అప్ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి పాల్గొని మాట్లాడుతూ





నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. సైబర్ నేరాల పై ఒంటరిగా మహిళలు తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీసేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలన్నారు. టీసేఫ్ ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సీఐ సుజాత, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ, కళాశాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

### మంత్రి పొన్నం మామ ఆధ్వర్యంలో

భీమదేవరపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త:



మల్లారం గ్రామంలోకాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ నాయకులు చేరారు. మంగళవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ మామ అయిన పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలను ఆర్థిక అభివృద్ధి చెందేందుకు సంక్షేమ పథకాలు చేపట్టిన అందున కాంగ్రెస్ పార్టీలోకి చేరామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బిఆర్ఎస్ నాయకులు గరిగ శ్రీనివాస్ కుమార్ ,సమ్మయ్య వెంకటేష్ ,అన్న వేణ వెంకటేష్ ,అనిల్ ,రవి ,నరేష్, పెద్ది రవి, పిట్టల రమేష్ పూలు వీరస్వామి ప్రశాంత్ రాజు రమేష్ చందు రవి తదితరులు చేరారు. వీరితోపాటు మల్లారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి నారగోని అనుషా నరేందర్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం

భీమదేవరపల్లి డిసెంబర్ 2 ప్రభాతవార్త:

వంగర ప్రభుత్వ వైద్యశాలలో కుటుంబ నియంత్రణ శిబిరాన్ని విజయవంతం చేశారు. మంగళవారం రోజున డాక్టర్ రెహమాన్ 17 మంది పురుషులకు వేసెక్టమి విజయవంతం నిర్వహించారు. మంగళవారం రోజున ప్రధాని పీవీ స్వగ్రామ వంగర లోని ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అల్లం అప్పయ్య , డాక్టర్ కృష్ణారావు విసక్టవి కుటుంబ నియంత్ర నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూపురుషుల భాగస్వామ్యాన్ని పెంచడం దీర్ఘకాలిక సురక్షిత కుటుంబ నియంత్రణ పద్ధతులను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. సూపర్వైజర్ మోహన్, హెడ్ నర్స్ అరుణకుమారి, ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## వరంగల్ జిల్లా గీసుగొండలో ప్రశాంతంగా జరిగిన రెండవ విడత నామినేషన్ల పర్వం

గీసుగొండ నవంబర్ 2 ప్రభాతవార్త

గీసుకొండ మండలంలో 21 గ్రామపంచాయతీలకు 188 వార్డు లకు రెండవ విడత నామినేషన్ల పర్వం నవంబర్ 30 ఆదివారం మొదలయ్యింది. మొదటిరోజు నామినేషన్లు నామమాత్రంగానే వచ్చాయి. సర్పంచికి 7 గురు, 188 వార్డులకు 3 గురు నామినేషన్లు వేశారు. రెండవ రోజు సోమవారము డిసెంబర్ 1 న సర్పంచ్ స్థానానికి 54 మంది, 188 వార్డులకు గాను 113 మంది నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. చివరి రోజు సాయంత్రం 8 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం మొత్తము సర్పంచ్ కి 129 మంది వార్డు స్థానాలకు 334 నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇంకా కొన్ని గ్రామాలలో కొమ్మాల, విశ్వనాధపురం, ఎల్కుర్తి, శాయంపేట, వంచనగిరి లలో జరుగుతుంది. మొత్తం వివరణలు ఇంకా తెలియాల్సి ఉంది. వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి "డా: సత్య శారద" ఆదేశానుసారం గ్రామపంచాయతీ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కుఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు క్లస్టర్ల వద్ద ఏర్పాటు చేశామని మండల అధికారులు "ఎంపీడీవో కృష్ణవేణి" ఎంపీ ఓ శ్రీనివాస్" తెలిపారు. ప్రతి క్లస్టర్లో నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ లైన్ డిస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ పత్రాలు స్వీకరించడం జరిగింది. మొత్తం మీద గీసుకొండ మండలంలో నామినేషన్ల కార్యక్రమం సజావుగా జరిగింది అని అధికారులు తెలిపారు.

## ఇంజనీరింగ్ కో-ఎడ్యుకేషన్ కాలేజీలో షిటీం అవగాహన కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 2 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కో-ఎడ్యుకేషన్ కాలేజీలో షీటీం అవగాహన కార్యక్రమంను ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిపి క్రైమ్ సదయ్య పాల్గొని విద్యార్థులకు షీ టీం యొక్క పనితీరును వివరించారు. అమ్మాయిలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా షీటీంకు విషయాన్ని తెలియజేయాలని, చదువుతోపాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుంటూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీటీమ్ వరంగల్ సిఐ సుజాత, కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే.సుమలత డాక్టర్ సిహెచ్ రాధికరెడ్డి, డాక్టర్ కల్పన డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ఎస్.సుజాత సూపరిండెంట్ బొలెపాక ప్రభాకర్, విజయ రావు, సీనియర్ అసిస్టెంట్ మజార్ అలీ, సూర్యకుమారి లావణ్య, గౌతమి, హరీష్ ఇ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## కృషి, పట్టుదలతో లక్ష్యాత్మకంగా చదవాలి

### మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్

వరంగల్ సిటీ డిసెంబర్ 2 ప్రభాతవార్త



విద్యార్థులు కృషి, పట్టుదలతో లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదివితే విజయం సాధిస్తారని మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ కజాంపురం దామోదర్ అన్నారు. మంగళవారం వరంగల్ కృష్ణ కాలనీలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ విద్యార్థులకు ఏర్పాటు చేసిన "సామాజిక, సంస్కార



విద్యావికాస ప్రేరణ" కార్యక్రమంలో ముఖ్యవక్తగా పాల్గొని మాట్లాడారు. సమకాలీన సమాజంలో పోటీ తత్వాన్ని అలవరచుకొని చాలెంజింగ్స్ గా ఎదగాలని అన్నారు. పేదరికం నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నంతంగా ఎదగాలనే పట్టుదల ఉండాలని, మనస్సు ఏవైపు మళ్లకుండా చదువుపై ఏకాగ్రత పెట్టాలని సూచించారు. నీతి, నిజాయితీ, కష్టపడే స్వభావం ప్రతి విద్యార్థికి ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని అన్నారు. కౌమార వయస్సులో తెలిసీ తెలియక అసాంఘికమైన, అనైతికమైన మార్గాలకు ఉత్తమమైన ఆలోచనలతో ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, కళాశాల ప్రిన్సిపాల్ శర్ధ్రుతి లెక్చరర్స్ శర్మ, హరికృష్ణ, రమణారెడ్డి, వనమాల, హేమలత, కరుణశ్రీ, ప్రవళిక, శబానా, సంగీత, ఉమ, విజయలక్ష్మి, మంజుల, కవిత, స్వప్న విద్యార్థినిలు పాల్గొన్నారు.

## హిందూ చైతన్య ఏక్తా ర్యాలీ విజయవంతం చేయండి

### ఆర్.వి.హెచ్.పి.ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు

వరంగల్ సిటీ డిసెంబర్ 2 ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ లో డిసెంబర్ 7న ఆదివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే హిందూ చైతన్య ఏక్తా ర్యాలీ విజయవంతం చేయాలని రాష్ట్రీయ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపెల్లి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం సాయంకాలం 4గంటలకు కాశిబుగ్గ వివేకానంద కాలేజ్ గ్రౌండ్ నుండి హిందూ (చైతన్య) ఏక్తా ర్యాలీ ప్రారంభమవుతుంది. కాశీబుగ్గలోని తిలక్ రోడ్డు మీదుగా వివేకానంద కాలనీ వరకు ర్యాలీగా వెళ్లి తిరిగి మళ్లీ వివేకానంద కాలేజ్ గ్రౌండ్ లో ముగింపు సమావేశం జరుగుతుంది. హిందూ సనాతన ధర్మం గురించి ప్రజలలో అవగాహన కల్పించడం కోసం హిందూ చైతన్య ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు మఠాధిపతులు పీఠాధిపతులుపాల్గొంటున్నారని కాశీబుగ్గలో ఉన్న హిందూ బంధువులందరూ కలిసికట్టుగా ఈ ర్యాలీలో పాల్గొని హిందువుల ఐక్యతను చాటాలని కోరారు.

# వేసవిలో లోడ్‌కు సరిపడేలా అన్నీ సత్వర చర్యలు

**- ఎస్ఈ కార్యాలయం అధునాతనంగా తీర్చిదిద్దాలని హితవు**

**- వినియోగదారుల సంతృప్తి ధ్యేయంగా పనిచేయాలి**

**-ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఐఏఎస్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాబోయే వేసవిలో లోడ్‌కు సరిపడేలా 100నుండి 160కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపుచేసే విధంగా చూడాలని ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఐఏఎస్ అన్నారు. మంగళవారం జనగామ జిల్లాలోని వడ్లకొండ 220/132 కెవి సబ్‌స్టేషన్‌ను ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి సందర్శించి అక్కడ కొత్తగా అవసరమైన ఫీడర్ల కొరకు ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. అనంతరం నూతనంగా నిర్మించే సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయాన్ని కూడా పరిశీలించి పలు సూచనలు చేశారు. పనుల పురోగతిపై చర్చిస్తూ అధునాతనంగా తీర్చిదిద్దాలని, వచ్చిదనం, మొక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తదనంతరం 33/11 కెవి పెంబర్తి గేట్‌వే సబ్



స్టేషన్‌ను సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఓఅండ్ ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) సిబ్బందితో సమావేశమై, విద్యుత్ సరఫరా నాణ్యత, ఫీల్డ్ సమస్యలు, భద్రతా చర్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీఎండీ డివిజనల్ ఇంజనీర్లతో సమీక్షిస్తూ రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం పనులు వేగంగా అయ్యేలా చూడలని కోరారు. ఇంటర్ లింకింగ్ పనులు, కొత్త సబ్‌స్టేషన్‌ల నిర్మాణం పనులు త్వరగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ కలెక్షన్లు 100శాతం రావాలన్నారు. వినియోగదారుల విశ్వాసాన్ని పెంచేది, ఫీల్డ్‌స్థాయిలో వినియోగదారులతో నేరుగా ఇంటరాక్షన్ అయ్యేది ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ సిబ్బందే నని అన్నారు.విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ఫీల్డ్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీఎండీ అన్నారు. ఒక్క చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది. కాబట్టి భద్రతకు ఎల్లప్పుడూ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పని ప్రారంభించే ముందు ఎల్‌సీ యాప్ ద్వారా అనుమతి తీసుకోవడం తప్పనిసరి" అని పేర్కొన్నారు.

**- ఉద్యోగులకు అత్యాధునిక భద్రతా పరికరాల అందుబాటు..:**

సంస్థ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగుల రక్షణ కోసం అవసరమైన హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ రాడ్స్, షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్లు అన్ని రకాల భద్రతా పరికరాలు అందిస్తున్నామని సీఎండీ తెలిపారు.

**- సమిష్టి కృషితోనే ప్రమాదాలు తగ్గుతాయి..:**

ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ప్రతిఒక్కరూ భద్రతపై ఒకే దృష్టితో పనిచేస్తేనే ప్రమాదాలు పూర్తిగా తగ్గుతాయన్నారు. ఈ దిశగా సంస్థ ఇప్పటికే పలు సంస్కరణలు చేపట్టిందని, భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నాం" అని వెల్లడించారు. సిబ్బంది పనిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, మెటీరియల్ అవసరాలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ సూపరింటెండింగ్ ఇంజనీర్ సిహెచ్. సంపత్‌రెడ్డి, డిఈ లు లక్ష్మీనారాయణ రెడ్డి, గణేష్, విజయ్‌కుమార్, సారయ్య, ఏడిఈ స్వామిరెడ్డి, ఈఈ సివిల్ వెంకటేశ్వర్లు, ఎస్ఏఓ సుదర్శన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మూడవ విడత నామినేషన్ ప్రక్రియ

**- ఎన్నికల సంఘం ఆదేశాలను పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగే మూడవ విడత నామినేషన్ స్వీకరణ ప్రక్రియకి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు దేవరుప్పుల, కొడకండ్ల, పాలకుర్తి మండలాలకు సంబంధించిన 91గ్రామపంచాయతీలు, 800 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ ప్రక్రియకి



సంబందించి అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నారన్నారు. 5 గంటలకు నామినేషన్ కేంద్రం గేటుమూసివేయాలని, నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియను త్వరగా పూర్తిచేసేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణకేంద్రం ముందు గ్రామపంచాయతీలోని వార్డులవారీగా ఫోటో ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల వివరాలను ప్రదర్శించాలని, నామినేషన్ కేంద్రం నుండి 100మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరిని అనుమతించరని, నామినేషన్ సమర్పించే అభ్యర్థులు, ప్రతిపాదించే వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికలసంఘం జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ తెలిపారు.

# కొత్త మద్యంషాపులకు ఎన్నికల వేళ "లక్కు.. కిక్కు.."

బచ్చన్నపేట, డిసెంబరు 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1నుండి కొత్త మద్యం షాపులలో మద్యం అమ్ముకోవడానికి అనుమతులిచ్చింది. ఈ కొత్త మద్యం షాపులకు ఏడాదంతా లక్కే లక్కుతోపాటు కిక్కు. డిసెంబర్‌లో సర్పంచ్ ఎన్నికలు, ఫిబ్రవరిలో సమ్మక్క సారలమ్మ మహాజాతర, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఆ తర్వాత మున్సిపాల్టీల ఎన్నికలు ఏడాదంతా నిర్వహిస్తారు. మండలంలోని మూడు మద్యం షాపులు కొత్తగా మద్యం అమ్మకాలు ప్రారంభమయ్యాయి. 3మద్యం షాపులకు గతంలో 2లక్షలకు టెండర్లు వేయగా ఈసారి గత నెలలో కొత్త మద్యంషాపు జరిగిన టెండర్లు దరఖాస్తు ధర 3లక్షలకు పెంచింది. దీంతో




ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. మద్యంషాపులో పాత రూమ్ లలోనే కొత్త పేర్లతో ప్రారంభమయ్యాయి. గతంలో సిండికేట్‌గా మారి ఎక్కడాలేని విధంగా అదనంగా సంపాదించారు. కొత్త మద్యంషాపులు రెండేళ్లపాటు కొత్త షాపులు మద్యం అమ్మనున్నాయి. ఈసారైనా సిండికేట్ కాకుండా ఎమ్మార్పీ రేటుకు మించి అదనపు వసూలు, కల్తీమద్యం లేకుండా విక్రయించాలని మద్యంబాబులు కోరుతున్నారు.

## జనగామ వార్త

### భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలుచేసిన మిద్దెపాక ప్రియాంక కరుణాకర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





జనగామ మండలం పసరమడ్ల గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ తరుపున సర్పంచ్ అభ్యర్థిగా మిద్దెపాక ప్రియాంక కరుణాకర్ రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం మండలంలోని శామీర్‌పేట పంచాయతీ కార్యాలయంలో రెండవ విడతలో భాగంగా పసరమడ్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మిద్దెపాక ప్రియాంక కరుణాకర్ కౌంటర్‌లో రెండవసెట్ నామినేషన్ వేసేందుకు గాను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీర్యాలీగా తరలి రెండవసెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం ప్రియాంక మాట్లాడుతూ నేను ఓటర్‌గా ఆశావాదిగా మాత్రమే కాదని, బాధ్యత వహించే నాయకురాలిగా వస్తున్నానని, పసరమడ్ల గ్రామాభి వృద్ధికి తన శాయశక్తులా కృషిచేస్తానని, గ్రామ ప్రజలు ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలన్నారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు ఓటువేసి గెలిపించాలని ప్రియాంక కరుణాకర్ కోరారు.

### పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

**- ఎస్ఐ డి. నరేష్‌యాదవ్**

రఘునాథపల్లి, డిసెంబరు 2 ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా అఖిల పక్షాలు,ప్రజలు సహకరించాలని ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... స్థానిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ బెల్టు షాపుల్లో మద్యం విక్రయించరాదని, అక్రమంగా మద్యం నిల్వ చేయరాదని ఆయన తెలియ జేశారు.ఎన్నికల కోడ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎమ్మార్వో ఎదుట బైండోవర్ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ఏలాంటి వివాదాస్పద రెచ్చగొట్టే పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆయన తెలియజేసారు.



# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

## -యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త

ఈనెల 5న నర్సంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన యుత్ కాంగ్రెస్ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా,వైద్యం,రోడ్లు,త్రాగునీరు,సాగునీరు,మరియ u పలు ప్రభుత్వ రంగ సంస్థల భవనాల నిర్మాణాలను చేపట్టి నియోజకవర్గాన్ని మరింత



అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికీ 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి ఈనెల 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల ప్రారంభోత్సవం చేసుకోబోతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి సభను విజయవంతం చేయవలసిందిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్,నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కె షఫిక్,నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్,చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద నరేష్,ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గద్ద అఖిల్,మహమ్మద్ సల్మాన్,దేశి సాయి పటేల్,మచ్చకంటి మనోజ్ కుమార్,మంచాల హరీష్,గద్ద నిఖిల్,అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నర్సంపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త

హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ మార్కెట్ హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని కోరారు. నర్సంపేట పట్టణంలో మంగళవారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ప్రాంగణంలో వ్యవసాయ గ్రేన్ మార్కెట్ హమాలి, దాడువాయి, స్వీపర్, చాట,ఎడ్లబండ్ల కార్మికులు మార్కెట్ యార్డ్‌లో పనిచేస్తూ లైసెన్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో ఉన్న హమాలి కార్మికులు 300 మంది కార్మికులు మార్కెట్లో పనిచేస్తుండేవారు గత కొన్ని సంవత్సరాలుగా పైబడి వయసు పైబడి పనిచేయలేని పరిస్థితిలో పని నుండి శాశ్వతంగా వెళ్లిపోవడం జరిగింది. తర్వాత కొత్తగా వచ్చిన హమాలీ కార్మికులకు లైసెన్సులు గుర్తింపు అదేవిధంగా మార్కెట్ యార్డ్‌లో పనిచేసే సమయంలో మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు, యూనిఫామ్




విశ్రాంతి గదులు సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మార్కెట్లో పనిచేసేటప్పుడు పనిలోగాని పని మీద నుంచి వెళ్ళు ప్రయాణంలో ప్రమాదానికి గురి అయితే వారి యొక్క కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి కాబట్టి గత ప్రభుత్వం ఒక లక్ష రూపాయల నుండి మూడు లక్షల పెంచి కానీ జీవో ఇవ్వకుండా అలసత్వం చేయడం వల్ల నష్టం జరిగింది. కాబట్టి ఇకముందు అటువంటి పరిస్థితి రాకుండా మార్కెట్ యార్డ్ కు వచ్చే సమయంలో ఇంటికి వెళ్లే సమయంలో గానీ ప్రమాదం జరిగితే పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు ఎడ్ల నాగులు,కోశాధికారి ఓదెల కనకమల్లు,కార్యదర్శి ఎల్లబోయిన రవి,చిన్నాల సారంగం,సోమయ్య,మొగిలి సాయిలు,అనిల్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

చెన్నారావుపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ ఫిరాయింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కాగా మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎల్లయ్య గూడెం ,16 చింతల తండా మాజీ సర్పంచ్ లో మంద జయ జనార్ధన్, బానోతు శారద గణేష్ అమీనాబాద్‌లో టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సింగర బోయిన కుమారస్వామి,బానోతు విక్రమ్,రాంసింగ్,బద్రునాయక్‌తో పాటు మరికొంతమంది ఉన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులయ్యే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కార్యదర్శి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ వీరారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్య గౌడ్ కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి యూత్ అధ్యక్షుడు హరీష్ నరసనాయక్ ధన సింగ్ తదితరులు ఉన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ ఫిరాయింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. కాగా మండలంలోని వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు సిద్ధన రమేష్ తెలిపారు. పార్టీలో చేరిన వారిలో ఎల్లయ్య గూడెం,16 చింతల తండా మాజీ సర్పంచ్‌లో మంద జయ జనార్ధన్, బానోతు శారద గణేష్ అమీనాబాద్‌లో టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సింగర బోయిన కుమారస్వామి,బానోతు విక్రమ్, రాంసింగ్, బద్రునాయక్ తో పాటు మరి కొంతమంది ఉన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులయ్యే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ వీరారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్య గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు హరీష్,నరసనాయక్, ధన సింగ్, తదితరులు ఉన్నారు.




# స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి చెంప పెట్టె

## -మాజీ ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి,డిసెంబర్ 2,ప్రభాతవార్త



రాబోయే సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు చెంపపెట్టుల సమాధానం చెబుతారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన అధికార కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఇనగాల ఐలయ్య ఇనగాల శ్రీధర్,ఇనిగాల లక్ష్మణ్,కత్తెరశాల రవి, కత్తెరశాల నరసింగరావు,కదులు బాలకృష్ణ,కదురు వీరమోహన్,గుర్రపు శ్రీను,అక్కపెల్లి రాజేష్,కామెర ప్రభాకర్‌తో పాటు సుమారు 10 కుటుంబాలు స్థానిక మాజీ ఉపసర్పంచ్ ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పెద్ది కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు,ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నీటి మూటల్ల మారాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఇది గమనించిన ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులకు ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట,డిసెంబర్ 2,ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ఈనెల 5న జరిగే సుమారు 1,000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయుటకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హెలిక్యాప్టర్ ల్యాండింగ్,భారీ బహిరంగ సభ స్థలాలను నేడు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్,డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డి,ఎస్బి ఏసీపీ జితేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్,టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్,డాక్టర్ పులి అనిల్,నర్సంపేట పిఏసిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఓర్సు అంజలీ,గంధం నరేష్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటుకు నోటు ప్రలోభాలకు దూరంగా ఉండాలి

భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త

ప్రజలకు సేవయాలనుకునేవారు ఓటుకు నోటు ఇవ్వరని, ఓటుకు నోటు ప్రలోభాలకు దూరంగా ఉండాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ అన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దొంగల రాజేందర్ ప్రజలను కోరారు. మంగళవారం భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో సర్పంచ్ , వార్డు మెంబర్ గా నామినేషన్లు వేయించిన అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ మాట్లాడుతూ బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు గెలుపు కోసం ప్రజల యొక్క అభిమానం గౌరవంతో ప్రశాంతమైన వాతావరణంలో ఓటు అడగాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేసే



విధంగా ఎన్నికలు జరగాలని అన్నారు. ఎన్నికల్లో లక్షలకు లక్షలు పెట్టి వృధా ఖర్చు చేయకుండా ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా స్వచ్ఛందంగా పోటీ చేయాలని అన్నారు. గతంలో కొంతమంది సర్పంచులుగా పోటీ చేసి గెలిచి ఇప్పటికి అప్పుల్లోనే ఉన్నారని అన్నారు. అవినీతి అక్రమాలు పాల్పడే వారు మాత్రమే ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులలో మార్పు రావాలని అన్నారు. ఓటుకు నోటు ఇచ్చి గెలవాలనే అభ్యర్థులకు బ్రేక్ వేయాలని ప్రభుత్వ యంత్రాగాన్ని కోరారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. రాజకీయాల్లో మంచి మార్పును ప్రజలు పోటీ చేసే అభ్యర్థులు ఈ ఎన్నికల నుండే తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పులిగుజా రాజు, బీజేవైఎం జిల్లా నాయకులు రేగల్ల వంశీ, బోణాల మధు, పెద్దవైన కిరణ్, సీనియర్ నాయకులు బొంధాలు, పిప్పళ్ల సునీత, బోనాల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి సాగర్

చిట్యాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన కోడల సమ్మయ్య, కలవచర్ల కృష్ణమూర్తి , కైలాపూర్ గ్రామానికి చెందిన చిన్న రాజయ్య లు అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుల అంతిమయాత్రలో పాల్గొని, సంతాపం ప్రకటించారు. ఆయన వెంట బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, పెరుమాండ్ల రవీందర్, మూసాపురి రవీందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఆర్‌సిఐ ని కలిసిన నాయకులు

భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఏఆర్ సీఐ కాశీరాం నాయక్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కలిసిన వారిలో ఎస్సీ ఎస్టీ కుల నాయకులు, లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అజ్మీర తిరుపతి నాయక్ , జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాకేష్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య నాయక్, మాజీ జెడ్పిటిసి జోగుల సమ్మయ్య, సప్పే హరినాథ్, చిట్టబోయిన సురేష్ , హరీష్ , ఆరేపల్లి రాజేష్ , అజ్మీర క్రాంతి, ప్రేమ్ దేవ్, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు (వేశాలపల్లి, పెద్దకుంటపల్లి)లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ… రైతులు శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తండా గ్రామపంచాయతీలో పోటాపోటీగా నామినేషన్లు

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో భూపాలపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటైన రెండు తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయి.. దీంతో గ్రామపంచాయతీల సంఖ్య 24 నుండి 26 కు చేరింది.. కొత్త జీపీలుగా ఏర్పాటయ్యాయి ఈ రెండు తండా లో పూర్తిగా ఎస్టీలు ఉండడంతో ఎస్టీ రిజర్వేషన్లు ఖరారయ్యాయి కొంపెల్లి తండాలో ఇప్పటివరకు ఐదు నామినేషన్లు వేశారు..

## పంచాయితీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### ఎన్నికల పరిశీలకులు ఫనింద్ర రెడ్డి

చిట్యాల, డిసెంబర్ 2 ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని జడల్ పేట, చిట్యాల క్లస్టర్లలో జరుగుతున్న నామినేషన్ ల ప్రక్రియను ఆయన సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి నీ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను, నిశితంగా పరిశీలించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్ ల స్వీకరణ విధానాన్ని సమీక్షించి పలు సూచనలు చేశారు. ఆర్వో, ఏఆర్ఓ లతో నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ నమోదు, అభ్యర్థులకు అందించే మార్గదర్శికాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవోలు, తహసిల్దారులు, పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక వసతుల సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎఫ్ ఎస్ టి బృందాలతో మాట్లాడి ఇప్పటివరకు చేసిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పరిరక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీ ఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, రవికుమార్, సిబ్బంది ఉన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి తెలిపారు. మంగళవారం టేకుమట్ల, చిట్యాల మండలంలోని జడల్ పేట గ్రామ పంచాయతిలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాలను నిశిత పరిశీలన చేయాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలలో సౌకర్యాలు, నామినేషన్ల స్వీకరణ విధానాన్ని సమీక్షించారు. ఆర్.ఓ., ఏఆర్ఓలతో నామినేషన్ పత్రాల పరిశీలన, రికార్డుల నిర్వహణ, నమోదుఅభ్యర్థులకు అందించే మార్గదర్శకాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా ఎఫ్ ఎస్ టి బృందాలతో మాట్లాడి ఇప్పటివరకు చేసిన తనిఖీలు, స్వాధీనం చేసుకున్న వస్తువులు, చేపట్టిన చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళి అమలులో పటిష్ట పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. ఎన్నికలను శాంతియుతంగా, నిబంధనలకు లోబడి నిర్వహించేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకొలని అధికారులకు సూచించారు.



## ఓసి టు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతి పత్రం ఇచ్చిన భూనిర్వాసితులు

భూపాలపల్లి, డిసెంబర్ 02, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఓపెన్ కాస్ట్ 2 భూ నిర్వాసితులు ఆకుదారువాడ, ఫకీర్ గడ్డ, హనుమాన్ నగర్, మదీనా కాలనీ, శాంతినగర్ కాలనీలకు చెందిన రైతులు తమ కాలనీలు డేంజర్ జోన్ పరిధిలో ఉన్నాయని తమ కాలనీవాసులకు నష్టపరిహారం చెల్లించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని గత తొమ్మిది సంవత్సరాల నుండి సింగరేణి యాజమాన్యం చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో ఈనెల 29వ తారీకు రోజున ఓపెన్ కాస్ట్ 2 ను ముట్టడించడం జరిగిందని ఈ సందర్భంగా సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి ఈ వారం రోజులు సింగరేణి సి ఎం డి బలరాం నాయక్ గారితో చర్చించి తమ సమస్యకు పరిష్కారం చూపుతానని చెప్పడంతో వెనుతిరిగిన కాలనీవాసులు ఇట్టి విషయమై స్థానిక జీఎం కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది. త్వరలో నష్టపరిహారం చెల్లించకుంటే తమ సమస్యకు పరిష్కారం చూపించక పోయినట్లయితే ఓపెన్ కాస్ట్ 2 ప్రాజెక్టును నిరవధికంగా బంద్ చేస్తామని భూనిర్వాసితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బుర్ర రమేష్, బుర్ర అనిల్ గౌడ్, బుర్ర మనోజ్ గౌడ్, సెగ్గం శంకర్, బుర్ర రాజయ్య గౌడ్, ఆముదాల రమేష్, బుర్ర బాబు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజీలు

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త:



ప్రజల సౌకర్యార్థం భూపాలపల్లి డిపో నుండి డిసెంబర్ నెలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలను ప్రకటిస్తున్నామని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందు ఒక ప్రకటనలో తెలిపారు.. టూర్ ప్యాకేజీ షెడ్యూల్ భద్రాచలం, అన్నవరం, విశాఖపట్నం, అరుణాచలం కు ప్రత్యేక ప్యాకేజీలు పొందుపరిచామని వివరాలు బుకింగ్ కోసం 970 196 7519 నెంబర్లను సంప్రదించి ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కుటుంబ సభ్యులతో సుఖదాయకంగా యాత్రలు చేయాలని కోరుతున్నామని భద్రత సమయపాలన ప్రయాణికుల సంతృప్తి డిపో యొక్క ప్రధాన లక్ష్యాలని ప్రతి టూర్కు అనుగుణంగా డిపో నుండి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు..

# గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆశావర్కర్లు కీలకం

మహబూబాబాద్ టౌన్,నవంబర్2,ప్రభాతవార్త: గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు ఆశావర్కర్లు అత్యంత కీలకమని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ అన్నారు. ఆశడేను పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీను 12వారాల లోపు తప్పనిసరిగా నమోదు చేయాలని, ఏఎన్‌సి చెకప్, రక్తపరీక్షలు, హీమోగ్లోబిన్ పరీక్షలు, బి.పీ పరీక్షలు, అల్ట్రాసౌండ్ వంటి సేవలను సమయానుకూలంగా అందించేందుకు కుటుంబ స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో చలితీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో శిశువులు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు



తీసుకోవాలని, వెచ్చని బట్టలు ధరించడం, రాత్రివేళల్లో బటయకు రాకుండా ఉండడం, వేడి ఆహారం తీసుకోవడం వంటి సూచనలను ప్రజలకు చేయాలన్నారు. ఆరోగ్య కార్య క్రమా లను రియల్‌టైమ్‌లో నమోదు చేయడం, పోర్టల్ డేటా అప్‌డేట్ చేయడం, హౌస్‌హోల్డ్ సర్వే ఖచ్చితత్వం పాటించడం వంటి అంశాల్లో ప్రతి ఆశ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సారంగం, లక్ష్మి నారాయణ, ప్రసాద్, రాజు, రామకృష్ణ, నిలోహణ, సౌమిత్, సక్కుబాయి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవం దిశగా కృషిచేయాలి

**-గుగులోతు వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్2,ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా పోటీలో నిలిచే అభ్యర్థులు అధిక మొత్తంలో ఖర్చుచేసి అప్పులపాలు కాకుండా ఏకగ్రీవం అయ్యేలా కృషిచేయాలని టిపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున నాయకులు సామరస్యంగా మాట్లాడుకొని గ్రామాల్లో ఏకగ్రీవం చేసుకొని తమతమ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పోటీకి దిగి విపరీతంగా అప్పులు చేసి ఖర్చుపెట్టి చేసిన అప్పులు తీర్చలేక ఉన్న భూములు అమ్ముకొని ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యలకు పాల్పడడం, వలసల పాలవడం తదితర సంఘటనలు అనేకం ఉన్నాయని అభ్యర్థులు గమనించాలని సూచించారు.

## విద్యాశాఖ అధికారిని కలసిన టిఎన్‌జీవోస్

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్2,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వి.రాజేశ్వర్‌ను మంగళవారం జిల్లా టిఎన్‌జీవోస్ అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట రోహిత్, గణేష్, ముజాహిద్‌అలీ తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు

గార్ల,డిసెంబర్2,ప్రభాతవార్త:



గార్ల మండలంలో రెండో విడతలో జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం పరిశీలకులు మధుకర్‌బాబు సందర్శించారు. నామినేషన్‌దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నామినేషన్‌లను స్వీకరించాలన్నారు. కేంద్రాల వద్ద 144సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శారధ, ఎంపిడిఓ మంగమ్మ, ఏఎస్సై, అధికారులు శ్రీహరి, రమేష్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-జిల్లా ఎస్పి శభరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:




రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పి డాక్టర్ శభరీష్ అన్నారు. మంగళవారం ఫ్రాడ్ కో ఫుల్ స్టాఫ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సైబర్ మోసాలు రోజురోజుకు కొత్త పద్ధతులతో పెరుగుతున్నాయని, రాబోయే ఆరు వారాల్లో రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఆరువారాల థీంలో భాగంగా 1వ వారం సైబర్‌సారథి-1930హెల్ప్‌లైన్, 2వ వారం స్కాం సే బాచో, 3వ వారం పైసా పీలం, 4వ వారం హర్ స్క్రీన్ సురక్షిత్, 5వ వారం మేర లాగిన్ మేర రూల్ ఐడెంటిటి థెఫ్ట్, 6వ వారం విమెన్, చైల్డ్ సేఫ్టి డేటింగ్‌యాప్ ట్రాపింగ్ కార్యక్రమాలు జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ పోలీస్ సైబర్ మోసాలు ఫుల్‌స్టాప్ పెట్టడానికి సిద్ధంగా ఉందని ఎస్పి స్పష్టం చేశారు. డిఎస్పిలు తిరుపతిరావు, గంద్రాతి మోహన్, సీఐ మహేందర్, ఎస్సై కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చితే భూసారం క్షీణిస్తుంది

మహబూబాబాద్ అగ్రికల్చర్,డిసెంబర్2,ప్రభాతవార్త: రైతులు వరికొయ్యలు కాల్చడం ద్వారా భూసారం క్షీణిస్తుందని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వరికొయ్యలను కాల్చవద్దని దాని ద్వారా భూమికి నిరూపయోగకంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.తిరుపతిరెడ్డి, ఏఈవో రంజిత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## వైభవంగా అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం

బయ్యారం,డిసెంబర్2,ప్రభాతవార్త:



బయ్యారం మండలానికి చెందిన గురుస్వామి గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో మహబూబాబాద్ అయ్యప్ప స్వామి దేశాలయంలో అయ్యప్పస్వామి మాలాదారుల ఇరుముడి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గురుస్వామి గుంజ వీరస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు చేశారు. శబరిమల యాత్రకు వెళ్లే ముందు అయ్యప్పస్వామి మాలాదారులు ఇరుముడి తలమీద పెట్టుకొని అయ్యప్పస్వామి నామస్మరణ చేస్తూ గ్రామోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గుంజ శివ దంపతులు, ఇతర స్వాములు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

బయ్యారం,డిసెబర్2,ప్రభాతవార్త:



మండలంలోని గ్రామపంచాయతీ నామినేషన్ల పర్వాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నామినేషన్ కేంద్రాలు బయ్యారం ఎంపిడివో కార్యాలయం, కొత్తపేట గ్రామపంచాయతీలలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్న తీరును బ్యాలెట్ బాక్సుల గదులను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ జరుగుతుందా అని ఎంపిడివో దీపికను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి మరియన్న, తహశీల్దారు నాగరాజు, ఎంపిఓ చంద్రమోహన్, పంచాయతీ సెక్రటరీ శ్రీధర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్,డిసెంబర్2,ప్రభాతవార్త: కవులకు, కళాకారులకు ఉమ్మడి వరంగల్ జిల్లా నిలయం అని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. 2026జనవరి 3నుండి5వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతి కేంద్రంలో జరిగే మూడవ ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా నుండి 150మంది కవులు, కళాకారులు వెళ్లడం గొప్ప విషయం అన్నారు. క్షేత్రస్థాయిలో అంతరించిపోతున్న కలలకు జీవం పోయడం, కళాకారులను, కవులను ఆదరించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ నలుమూలల చాటిచెప్పే ప్రతి ఒక్క కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రపు సత్యనారాయణ, వీరయ్య, శ్రీనివాస్, ఉషారాణి, అనురాధ, భరత్ తదితరులు పాల్గొన్నారు.



## ఓట్లేసేందుకు కాదు. ఓట్లు వేయించుకోవడానికి

నర్సింహులపేట, డిసెంబర్ 2 ప్రభాతవార్త



వరుసలో నిలుచున్న వారంతా.. ఓట్లు వేసేందుకు కాదు... ఎన్నికల్లో పోటీకి నామినేషన్లు వేసేందుకు వేచి చూస్తున్నారు..పంచాయతీల రెండవ విడత ఎన్నికల నినేషన్లు చివరి రోజు కావడంతో మంగళవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో రాత్రి వరకు బారులు తీరారు.నామినేషన్లు వేసేందుకు ఆశావాహులు పంచాయతీ కార్యాలయం వద్ద భారీగా తరలి రావడంతో అధికారులు ప్రత్యేక స్లిప్పులు ఇచ్చారు.దీంతో నిర్ణీత సమయం ముగిసినా స్లిప్పున్న వారి నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్నారు.స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## సర్పంచ్ బరిలో యువ కెరటం

**ఆశీర్వదించండి అండగా ఉంటా**

**గ్రామ ప్రజల బాగుకోసం**

**స్వతంత్ర అభ్యర్థి చెలిమెల్ల గణేష్**

నర్సింహులపేట,ప్రభాతవార్త డిసెంబర్ :



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం, నర్సింహులపేట గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ముందుకు స్వతంత్ర అభ్యర్థిగా వస్తున్నానని చెలిమెల్ల గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ సంబరాలలో నేను మన గ్రామానికి బతుకమ్మ తల్లి విగ్రహంనీ యువ దళపతి భూపాల్ నాయక్ సహకారంతో నిర్మించాను అక్క చెల్లెమ్మలు ఆదరించారు అలాగే ఇప్పుడు వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇస్తే మన గ్రామంలో అభివృద్ధికై తోడుంటానని ఆయన అన్నారు గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించిన ప్రతి అక్క చెల్లెమ్మలకు అన్నలకు నా యొక్క ధన్యవాదాలు అని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని గెలిచిన తర్వాత అభివృద్ధి చేయకపోతే నిలదీసే హక్కు మీ అందరికీ ఉందని యువతకు అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని చెలిమెల్ల గణేష్ అన్నారు.

## కాశ్య తండలో బిఆర్ఎస్ అభ్యర్థి జోరు ప్రచారం

నెల్లికుదురు,డిసెంబర్ 2,ప్రభాత వార్త

మండలంలోని కాశ్య తండ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భారత రాష్ట్రసమితి ప్రచారంలో దూసుకుపోతుంది. వార్డు సభ్యులను ఏకగ్రీవం చేసే దిశగా అడుగులేస్తున్నారు. మంగళవారం కాశ్య తండలో భారత రాష్ట్ర సమితి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బోడ నరసింహ నాయక్ ప్రచారంలో దూసుకుపోతున్నారు.తన మద్దతు దారుల,నాయకులతో కలిసి తండలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరిగి ఓట్ల కోసం అభ్యర్థిస్తున్నారు.ఈ సందర్భంగా నరసింహా నాయక్ మాట్లాడుతూ.. తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదేనని, ఆదరించి అధిక మెజార్టీతో గెలిపిస్తే తండా రూపురేఖలు మారుస్తానని అన్నారు. మాలోతు హుస్సేన్,భీమా,బాలు,వెంకన్న,పవన్,వీరన్న,సోని,మంగ్లీ, లక్ష్మణ్,రాంజీ,రవీందర్, బానోత్ అశోక్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## వరిపల్లి కుటుంబంలో విషాదం

నెల్లికుదురు,డిసెంబర్ 2,ప్రభాతవార్త



మండల కేంద్రంలో వరిపల్లి యాకయ్య(53)అకాల మరణంతో వరిపల్లి కుటుంబంలో విషాదం అలుముకుంది.ఇటీవలనే యాకయ్య సతీమణి యాకమ్మ గుండె పోటుతో మృతి చెందగా ఆ సంఘటన నుండి వారు తేరుకోకముందే యాకయ్య మరణంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.కాగా వరిపల్లి కుటుంబ సభ్యులు పదేమోసి అంతక్రియలో భాగస్వాములు అయ్యారు.యాకయ్య కు కుమారుడు మురళి,కూతురు వసుమతి లు ఉన్నారు. వరిపల్లి మల్లయ్య,లక్ష్మయ్య,శ్రీను, ఉప్పలయ్య, డాక్టర్ నరేష్, వెంకటేష్, పూర్ణచందర్, లింగయ్య, కొలిపాక యాకయ్య తోపాటు పెద్ద ఎత్తున అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## హోంగార్డ్స్ సమస్యలను పరిష్కరించాలి

**ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు**

డిసెంబర్ 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



తెలంగాణ రాష్ట్రంలో హోంగార్డ్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు. 2016 నుండి హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదు కానీ ఈ సంవత్సరం నుండి డిసెంబర్ 6 ని హోంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం, అలాగే గతంలో హోంగార్డ్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిసిసి అధ్యక్షునిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంగార్డ్స్ కి ఇచ్చిన అనేక హామీలు ఇంతవరకు పరిష్కారం కాలేదు. కాబట్టి ముఖ్యమంత్రి హోదాలో హోంగార్డ్స్ కి మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సాధారణ పరిస్థితులలో అత్యవసర పరిస్థితులలో సాధారణ పోలీసులు లాగే విధులు నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14,500 మంది హోంగార్డ్స్ కి హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయడంతో పాటు హోంగార్డ్స్ వ్యవస్థలో కూడా కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లికి ఒక హోంగార్డు ని ఏకగ్రీవంగా సర్పంచ్ గా గెలిపించిన స్ఫూర్తితోనే హోంగార్డ్స్ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నాం అని తిరునహరి శేషు అన్నారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పరిశీలన కేజీబీవీ సందర్శన

ధర్మసాగర్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త):

మల్లికుదుర్ల వేలేరు క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణన పరిశీలన వేలేరు కేజీబీవీ సందర్శనను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ వెంకట్ రెడ్డి మంగళవారం చేశారు.ఈ నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నుండి సర్పంచ్ వార్డు స్థానాలకు నామినేషన్ పత్రాలను స్వీకరిస్తుండగా ప్రక్రియను పరిశీలించారు.అప్పటివరకు వచ్చిన నామినేషన్ల సంఖ్యను అదనపు కలెక్టర్ ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాట్లను నామినేషన్ల ప్రక్రియను నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు.వేలేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థినులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు విద్యార్థినులకు వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు.విద్యార్థినులకు భోజనం వడ్డిస్తుండగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు.విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు.ఈ సందర్భంగా వేలేరు తహసిల్దార్ కోమి ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎన్నికల నియమావళిని సమర్థంగా అమలు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ బాబు**

నర్సింహులపేట,డిసెంబర్2 ప్రభాతవార్త



ఎన్నికల నియమావళిని సమర్థంగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ బాబు అన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో మూడవరోజు నామ పత్రాల స్వీకరణ ప్రక్రియను మంగళవారం పరిశీలించారు.వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు.పోటీ చేసే అభ్యర్థి బలపరిచే వ్యక్తిని మాత్రమే లోనికి అనుమతించాలని సిబ్బందికి సూచించారు.ఇతరులను క్లస్టర్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఉంచాలన్నారు.ఆయన వెంట జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మరియన్న,స్థానిక ఎంపీడీవో రాధిక,ఎంపీఓ కిన్నర యాకయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర కబడ్డీ సెక్రటరీగా తోట సురేష్

నర్సింహులపేట,డిసెంబర్02 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అసోసెట్ జాయింట్ సెక్రటరీగా మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కొమ్ములవంచ గ్రామానికి చెందిన తోట సురేష్ నియామకమయ్యారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి మద్ది మహేందర్ కు అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ పెద్దలందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## అయ్యప్ప స్వాముల అన్నదానం కొరకు విరాళం

నర్సింహులపేట,డిసెంబర్02 ప్రభాతవార్త

నర్సింహులపేట గ్రామ అయ్యప్ప స్వాముల అన్నదానానికి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న రూ.5116లు విరాళాన్ని అయ్యప్ప కమిటీకి ప్రతినిధులకు అందజేశారు.అంతకు ముందు అయ్యప్పల కుటీరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కుటీర ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులను సత్కరించారు.విరాళం అందజేయడం అభినందనీయమని కొనియాడారు.ఆలయ గురుస్వాములు మొగలగాని యాదగిరి,కల్లెడ మధు,అనుమాండ్ల వెంకటరెడ్డి,బండి రమేష్,ఏరనాగి రమేష్ తదితరులు ఉన్నారు.



## కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు

**కేసముద్రం డిసెంబర్ 2 ప్రభాతవార్త....**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని సిలోయం ప్రార్ధన మందిరం లో కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలు జరిగాయి. క్రిస్మస్ పర్వదిన మాసంలో మండలంలోని పాస్టర్లు క్రైస్తవ సోదరులందరూ కలిసి ఘనంగా ప్రీ ఐక్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. ఇట్టి వేడుకలలో ముఖ్య అతిథులుగా పెనూయేల్ బాప్టిస్ట్ చర్చ్ దైవజనులు పి విక్టర్ బాబు రాజు పాల్గొని క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రమండలానికి వెళ్లి వచ్చిన జాన్ ఎర్లిన్ మానవుడు అంతరిక్షానికి వెళ్లి రావడం గొప్ప కాదు గాని అంతరిక్షమును సృష్టి చేసిన దేవుడు ఈ భూమి మీదకి రావడం చాలా గొప్ప విషయమని అన్నారు ఏసుక్రీస్తు దేవుని స్వరూపము కలిగినవాడై దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనక మానవులను తమ పాపములనుండి విడిపించి రక్షి ంచడానికి లోక రక్షకుడిగా కన్య మరియ గర్భమున దీనుడుగా ఈ లోకంలో నరావతారిగా పుట్టడమే క్రిస్మస్ అని అన్నారు. బిషప్ మల్లెపాక తిమోతి,బిషప్ పిల్లి కుమారస్వామి,బిషప్ లివింగ్ వాటర్, రెవరెండ్ ఆర్ సామ్యూల్,దుర్గం



సుధాకర్, అబ్రహం,క్రిస్మస్ కేకు కట్ చేసి పి విక్టర్ బాబు రాజ్ ఫెలోషిప్ పాస్టర్లు క్రిస్మస్ కేకును కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ ఈఅధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్,కార్యదర్శి ఖాతా పిలిఫ్,ఉపాధ్యక్షులు వల్లందాస్ సుధాకర్,ట్రెజరర్ జల్లె ఇజ్రాయిల్,జాయింట్ సెక్రెటరీ సామ్యూల్ కిరణ్, పాస్టర్లు మారేపాక రత్నం, అప్పాల పేతురు,ఇఎస్ ప్రభుజీవన్,కెవి రూబెన్ పాల్, శ్రీధర్,కాలేపాక మహేందర్, ఇసంపల్లి పేతురు, మండలంలోని క్రైస్తవ సోదరులు సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో పాల్గొన్న భక్తులు క్రిస్మస్ గీతాలు ఆలపించారు, చిన్నారులు నృత్యాలను చేసి యేసుక్రీస్తును ఘనపరచారు.

## ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

**....సరైన ప్రణాళికతో చదివితేనే లక్ష్యం నెరవేరుతుంది :**

**. కేసముద్రం డిసెంబర్ 2 ప్రభాతవార్త..**

..మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండ నందు మంగళవారం ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు,పలు అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులుకు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బాట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని



తెలిపినారు.అంతే కాకుండా విద్యార్థులు వివిధ కెరీర్స్ గురించి , విద్యార్థులు వారి కుటుంబ పరిస్థితులు ,ఆసక్తులు తెలుసుకునేందు కెరీర్ హ్యాండ్ బుక్స్, స్టూడెంట్ సెల్ఫ్ డిస్కవరీ బుక్ లెట్, కెరీర్ బ్యానర్ వంటి కెరీర్ మెటీరియల్ విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు తెలంగాణ స్టేట్ చాప్టర్ కో ఆర్డినేటర్ రమేష్ దొంత, ప్రాజెక్ట్ లీడ్ వాసుదేవ చారి నీ పాఠశాల సిబ్బంది మరియు మండల విద్య అధికారి కాలేరు యాదగిరి వారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఎంఎం డిపోను మానుకోటలోనే నిర్మించాలి

**గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

భారత రైల్వే వారు మహబూబాబాద్ ప్రాంతానికి మంజూరు చేసిన రైల్వే మెగా మెయింటినెన్స్ డిపోను ఎట్టి పరిస్థితుల్లో మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేసే విధంగా చూడాలని టిపిజెఎసి, టిజెఎసి నాయకులు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు ఆయా సంఘాల నాయకులు మైస శ్రీనివాసులు, డోలి సత్యనారాయణల ఆధ్వర్యంలో ఒక బృందం మంగళవారం మండలంలోని తావుర్యాతండాలోని హుసేన్‌నాయక్ నివాసగృహంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్‌లో నిర్మిస్తామని చెప్పిన ఈ ప్రాజెక్టును వేరే ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు కొనసాగుతున్న నేపథ్యంలో హుసేన్‌నాయక్‌ను కలిసి మాట్లాడినట్లు తెలిపారు. గిరిజన జనాభా అధికంగా ఉండి అభివృద్ధికి దూరంగా ఉన్న మానుకోట జిల్లాలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు ఆవశ్యకతను



గుర్తించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అది అమలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కాగా తమ వినతి పట్ల హుసేన్‌నాయక్ సానుకూలంగా స్పందించారని, ఆర్ఎంఎం డిపో మహబూబాబాద్ ప్రాంతంలోనే ఏర్పాటు చేయడం కోసం తాము కూడా గత కొంత కాలంగా కృషి చేస్తున్నామని, అది ఇక్కడే నిర్మాణం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో షేక్ జానీ, బి రవీందర్‌లు ఉన్నారు.

## తొలిగేదెవరు...మిగిలేదెవరు..!

**పంచాయతి పోరుకు తేలనున్న లెక్క**

**నేడు నామినేషన్ల ఉపసంహరణ**

**గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**

పంచాయతి ఎన్నికల బరిలో నిలిచేదెవరో తేలే తుది ఘట్టం నేడు పూర్తి కానుంది. పంచాయతి ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో తొలిదశ పోలింగ్ జరుగుతున్న మండలాల్లో గూడూరు మండలం కూడా ఒకటి. ఇందుకొరకు గత నెల 27 నుండి నామినేషన్ల స్వీకరణకు తెరలేపి పరిశీలన, తిరస్కరణ ఘట్టాలను ముగించారు. మండలంలోని 41 గ్రామపంచాయతిలకు తొలివిడతలో ఎన్నికలు జరుగుతుండగా 41 సర్పంచ్ స్థానాలు, 354 వార్డు స్థానాలకు ఈనెల 11న పోలింగ్ జరగనుంది. ఎన్నికల బరిలో పాల్గొనేందుకు వివిధ పార్టీలు బలపరచిన అభ్యర్థులు సర్పంచ్ స్థానాల కొరకు 329 మంది, వార్డు స్థానాలకు 1048 మంది నామినేషన్లు దాఖలు చేసారు. పరిశీలన పర్వం పూర్తి చేసిన తర్వాత సర్పంచ్ అభ్యర్థులుగా 262 మంది, వార్డు స్థానాలకు 1014 మంది మిగిలారు. కాగా బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ఉండగా ఇందులో ఎందరు తప్పుకుంటారో...ఎందరు బరిలో నిలుస్తారోనన్న చర్చ మండల వ్యాప్తంగా వాడివేడిగా కొనసాగుతున్నది. విచిత్రమైన పొత్తులు, వింత సమీకరణాలతో రాజకీయ పెద్దలు పావులు కదుపుతున్న క్రమంలో ఎవరు ఎవరికి మద్దతునిస్తారు, ఎవరికి ఏ స్థానాలు కేటాయిస్తారన్న దానిపై ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు చెందిన నాయకత్వం మంగళవారం రాత్రి వరకు ఎక్కడిక్కడ మంతనాలను కొనసాగించింది. ప్రధానంగా సర్పంచ్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొననున్నట్లు చెపుతున్న గూడూరు మేజర్ పంచాయతి ఎన్నికల విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠ చర్చనియాంశంగా మారింది. కాంగ్రెస్ మద్దతుతో ఎమ్మెల్యే మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమానాయక్‌లు ప్రకటించిన అభ్యర్థి ఎన్నికల బరిలోకి ముందుకెళుతుండగా కాంగ్రెస్‌లోని మరోవర్గం బలపరుస్తున్న అభ్యర్థి బిఆర్ఎస్, బిజెపిల మద్దతు కూడగట్టుకొని గట్టిపోటీనిచ్చే దిశగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు అభ్యర్థులు తమ ఇంటింటి ప్రచారానికి కూడా తెరలేపి బల ప్రదర్శనకు దిగుతున్నారు. సోషల్ మీడియా వేదికగా ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాగా మిగతా గ్రామపంచాయతీల్లో కూడా పార్టీల మధ్య పొత్తులు, పంపకాలతో ఆశవహులుగా ఉన్న అభ్యర్థులు తమ గెలుపును సుగమం చేసుకునే దిశగా అన్ని కోణాల్లో తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం కీలకం కానుంది. పోటీలో ఉండాలని స్వతహాగా నామినేషన్లు వేసిన వారు కొందరైతే పొత్తులు, పంపకాల వ్యవహారం తేలినతర్వాత బరి నుండి తప్పుకోవచ్చులేనని నామినేషన్లు వేసినవారు ఉన్నట్లు రాజకీయవర్గాలు చర్చించుకుంటుండగా బుధవారం ఎంతమంది తప్పుకుంటారో...ఎంతమంది పోరులో నిలబడతారో తెలియనుంది. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత గుర్తుల కేటాయింపు ఆ తెల్లవారి నుండే ప్రచార హోరు ప్రారంభం కానుంది.




## గంగారంలో నేటి నుండి నామినేషన్ల పర్వం

**గంగారం డిసెంబర్ 2,ప్రభాతవార్త**

మండలంలోని 12 గ్రామల సర్పంచ్,100 వార్డ్ మెంబర్స్ కు ఎన్నికల నమినేషన్ల్ కు,అధికారులు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారునేటి నుండి నామినేషన్ ప్రక్రియ మొదలవ్వగా మండలంలోని గంగారం, బావుం ుగొండ,కోవ , మర్రిగూడెం,కమారాం,పోనుగొండ్ల,దుబ్బగూడెం, మడగూడెం, తిరుమల గండి,కోడిశాల మిట్ట, గ్రామా పంచాయతీల్లో మొత్తంఓటర్లసంఖ్య పురుషులు ,4563, ఉ మొత్తం లో 9194 ఓట్లను ప్రజలు వినియోగించుకోనున్నారు

## గంగారం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా బూర్క యాదగిరి

**గంగారం డిసెంబర్ 2ప్రభాతవార్త**



కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా,బూర్క యదగిరిని నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు పంచాయతీ రాజ్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలతో నియమించినటువంటి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు

## మారుమోగిన అయ్యప్ప శరణుఘోష

**ఆలయంలో నారికేళ పడిపూజ**

**గూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త**



గూడూరులోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప భక్తులు శరణుఘోషతో మారుమోగింది. గూడూరుకు చెందిన నారికేళ గురుస్వామి హంసావత్ శ్రీనివాస్, త్రివేణి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పడిపూజ కార్యక్రమానికి అనుబంధంగా ఆరోజు ఉదయం పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి అదేరోజు రాత్రి లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో పదునెట్టాంబరి మండపం ఏర్పాటు చేసి నిర్వహించిన పడిపూజలో భక్తులు పాల్గొని అయ్యప్పస్వామిని కొలుచుకున్నారు. కేసముద్రం అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి, కేరళ తంత్రి విష్ణునారాయణ పొట్టి పడి పూజా కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో భక్తులు భజనపాటలు పాడుతూ భక్తి పారవశ్యంతో మైమరిచిపోయారు. అయ్యప్ప శరణుఘోష మధ్య పదునెట్టాంబరిపై కర్పూర దీపాలు వెలిగించి పరవశించిపోయారు. అర్ధరాత్రి వరకు కొనసాగిన పూజా కార్యక్రమం, అభిషేకాలు, భజనల తర్వాత భక్తులకు తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పానుగంటి శ్రీనివాస్, దారం శ్రీనివాస్, దోసపాటి శ్రీనివాస్, కల్వల రంజిత్, పురోహితుడు నరేష్‌శాస్త్రి, హంసావత్ దీపక్‌తో పాటు వివిధ స్థాయిల అయ్యప్పదీక్షా భక్తులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లోని పలు గ్రామాలలో నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన డిసిపి

**ధర్మసాగర్ డిసెంబర్ 2 (ప్రభాతవార్త):**

మంగళవారం వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి కవిత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా దేవునూరు ధర్మసాగర్ గ్రామాలలో నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు.పోలీస్ సిబ్బంది స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలకు సూచించినారు.ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా ధర్మసాగర్ సిఐ శ్రీధర్ రావు డీసీపీకి పూల మొక్క అందించి పోలీస్ స్టేషన్ లోకి ఆహ్వానం పలికారు. డిసిపి ఆర్టీసీపీ వివిధ రకాల రికార్డ్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో

జిల్లాలో పెండింగ్ ఉన్న రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్అండ్బి శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ, ఆర్అండ్బి ఇంజనీరింగ్, ప్రణాళిక శాఖల అధికారులతో రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో జరుగుతున్న ప్రతి గ్రామ, మండలం, ప్రధాన రహదారుల నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, ఆలస్యం జరిగితే కారణాలు వివరించాలని అధికారులను ఆదేశించారు.



నాణ్యతలో రాజీ పడొద్దని క్వాలిటీ కంట్రోల్ ద్వారా పరీక్షించాలని తెలిపారు. మేడారం జాతర దృష్టిలో ఉంచుకొని జాతరకు అనుసంధానం చేసే రోడ్ల పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ఎవరైనా కాంట్రాక్టర్ పనుల విషయంలో అలసత్వం వహిస్తే వారిని తొలగించి వేరొక కాంట్రాక్టర్తో పనులు పూర్తి చేపించాలని తెలిపారు. ఆర్అండ్బితో పాటు ఇతర ఇంజనీరింగ్ శాఖలతో మళ్ళీ ఒక సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఆర్అండ్బి శాఖ ద్వారా ప్రణాళిక, ప్రణాళికేతర, డిఎంఎఫ్టి, ఎస్టీ ఎస్డిఎఫ్, ఎస్సి ఎఫ్డిఎఫ్, ఆర్డీఎఫ్, బిల్డింగ్స్, సిఆర్ఐఎఫ్, ఎల్డబ్ల్యుఈ ద్వారా 578.71 కోట్లతో 38 పనులు చేపట్టామని, వాటిలో 7 పనులు పూర్తి కాగా, 16 పనులు పురోగతిలో ఉన్నాయని, 15 పనులు ప్రారంభంకాలేదని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్అండ్బి ఈఈ రమేష్, సీపీఓ బాబురావు, ఆర్ అండ్బి డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణశ్రేయస్సు స్థితిస్థాపకత అమలుకు జిల్లా ఎంపిక

**- గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిపెంపు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, డిసెంబరు 2 ప్రభాతవార్త :

వలసలను నిరోధించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ శ్రేయస్సు స్థితిస్థాపకత కార్యక్రమానికి జనగామ జిల్లా ఎంపికైందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం తెలిపారు. గ్రామీణ జీవనోపాధిని మెరుగుపరచి మహిళలను, యువతను, రైతులని మరింత సంపన్నంగా, స్థితిస్థాపకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్లో ప్రకటించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎంపికైన నేపథ్యంలో మంగళవారం రూరల్ డెవలప్మెంట్ జాయింట్ సెక్రటరీకి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ శ్రామిక శక్తికి కొత్త నైపుణ్యాలను అందించడం, అలాగే ఆయా ప్రాంతాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం, వ్యవసాయం, ఇతర గ్రామీణ సంస్థలను మెరుగుపరచడానికి కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడం తదితర అంశాలకు సంబందించిన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో ముున్ముందు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పనులకోసం వేరేప్రాంతాలకు వలసలు అవసరం లేకుండా గ్రామాల్లో తగినంత అవకాశాలను సృష్టించే ఈ కార్యక్రమంలో గ్రామీణ మహిళలు రైతులు, యువత, భూమిలేని కుటుంబాలు లబ్ధి పొందనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



# పంచాయితీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**-కలెక్టర్ సత్యశారద దేవి**

నర్సంపేట, డిసెంబర్ 2, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ ఎన్నికలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆర్వోలు, ఏఆర్వోలకు ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటితో రెండవ విడత ఎన్నికల నిర్వహణకు నామినేషన్ల గడువు ముగిసిందని ఇక స్క్రూటినీ ఉపసంహరణలను పారదర్శంగా చేపట్టాలన్నారు. అదేవిధంగా ఈ నెల 11న మొదటి విడత, 14న రెండవ విడత ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు. అధికారులు నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అభ్యర్థులకు గుర్తుల కేటాయింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. ఎలాంటి అపోహలకు పాల్పడకుండా విధులను నిర్వర్తించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి కృష్ణ, ఆర్డీఓ ఉమారాణి, ఎంపీడీఓ శ్రీనివాస్ రావులు పాల్గొన్నారు.

# సిబ్బంది సహాయం తీసుకోండి

**- కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

నర్మెట, డిసెంబరు 2 ప్రభాతవార్త :



నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో అదనపు సిబ్బంది సహాయంతో సకాలంలో స్వీకరణ కార్యక్రమం ముగించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. నర్మెట మండలకేంద్రంతో పాటు మచ్చుపహాడ్లో ఏర్పాటు చేసిన ఎన్నికల నామినేషన్ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. అనంతరర ఆయన ఎంపీడీఓ కావ్య శ్రీనివాసన్, తహసీల్దార్ మొహసిన్, రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీపీఆర్వో బండి పల్లవి, నర్మెట సీఐ ముస్కు అబ్బయ్య. రఘునాథపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నైనాల నగేష్, ఏఎస్సై వెంకట్రెడ్డి. ఎంపీఓ వెంకట్ మల్లి కార్జున్ ఉన్నారు.

# టాలీప్రైమ్“ పై వర్క్‌షాప్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 2 ప్రభాతవార్త :

కేయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో "టాలీప్రైమ్ కాన్సెప్ట్‌లు, ఫీచర్లు ప్రాక్టికల్ వినియోగం" అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను ప్రిన్సిపల్ ఆచార్య అమరవేణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ టాలీప్రైమ్ అనేది ప్రపంచవ్యాప్తంగా 8మిలియన్లకు పైగా వినియోగదారులను కలిగి ఉన్న ప్రముఖ బిజినెస్ సాఫ్ట్‌వేర్. భారతదేశంలో అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో దాదాపు 80మార్కెట్ షేర్‌ను కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేందర్ కట్ల, ప్రొఫెసర్ వరలక్ష్మీ, ప్రొఫెసర్ నరసింహచారి, డాక్టర్ ఫణీంద్రకుమార్, డాక్టర్ ప్రగతిరెడ్డి పాల్గొన్నారు.




# పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు లోకేటీ రమేష్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రెండు దశాబ్దాలుగా సౌత్ బస్తర్ ప్రాంతంలో నిషేధిత సీపీఐ(మావోయిస్టు) పార్టీలో అజ్ఞాతంలో పనిచేసిన సీపీఐ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ(డీకెఎస్‌జడ్‌సీ), సౌత్‌బస్తర్ పరిధిలోని చైతన్య నాట్యమంచ్(సీఎన్ఎంలో డివిజనల్ కమిటీ సెక్రటరీ (డీసీఎస్)స్థాయి నాయకుడు అయిన లోకేటి రమేష్ అలియాస్ అశోక్ అలియాస్ నరేందర్, అలియాస్ రాజేశ్వర్, అలియాస్ రమేష్‌రావు మంగళవారం జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీలు పండరి చేతన్‌నితిన్, భీంశర్మ సమక్షంలో జనజీవన స్రవంతిలో కలిసారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ రూ. 25వేలు నగదును లకేటి రమేష్‌కు అందచేశారు. ఈసందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీపీ రాజమహేంద్రనాయక్ లొంగిపోయిన సీపీఐ (మావోయిస్టు) సభ్యుడు లోకేటి రమేష్ వివరాలను తెలియచేశారు. కామారెడ్డి జిల్లాలోని ఇస్రోజి వాడకు చెందిన లోకేటి రమేష్ అలియాస్ అశోక్, నరేందర్, రాజేశ్వర్ (34)తండ్రి లోకేటి రాజేందర్‌రావు అలియాస్ చందర్, అలియాస్ పడకలస్వామి సీపీఐ(మావోయిస్టు) దండకారణ్య స్పెషల్‌జోనల్ కమిటీ వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో సెక్రటరీగా పార్టీలో పనిచేస్తున్నారని తెలిపారు. కాగా, లోకేటి రమేష్ 2016లో గొట్టా బొజ్జి అలియాస్ కమల ఏసీఎం, పామెడ్ ఎల్‌ఓసీ



కమాండర్‌ను వివాహం చేసుకున్నాడని, ఇతని భార్య 2023లో అరెస్టు అయ్యి ప్రస్తుతం రిమాండ్‌లో ఉందన్నారు. అలాగే 2005లో ఇతను తన సోదరి లోకేటి లావణ్యతో సీపీఐ(మావోయిస్టు) పార్టీలో చేరాడన్నారు. ఒకసంవత్సరం పోతుల కల్పన అలియాస్ సుజాత, సీసీదగ్గర పనిచేసి అనంతరం సీఎన్ఎంకు బదిలీ అయ్యారని, 2008లో ఏసీఎంగా పధోన్నతి పొంది 2011వరకు సీఎన్ఎంలో పనిచేశారన్నారు. 2012లో ఉసూర్ ఎల్‌ఓసీ కమాండర్‌గా బదిలీ అయ్యారన్నారు. 2013లో డీవీసీఎంగా పధోన్నతి పొంది పామేడ్ ఎసీకి సెక్రటరీగా బదిలీ అయ్యారన్నారు. 2019లో జేగురుగొండ ఎల్‌ఓసీ కమాండర్‌గా పనిచేశారని, 2021లో డీవీసీఎస్‌గా పధోన్నతి పొంది సీపీఐ (మావోయిస్టు) డీకెఎస్‌జడ్‌సీ సౌత్‌బస్తర్ డీవీసీ పరిధిలో సీఎన్ఎంకు బదిలీ అయ్యి ప్రస్తుతం కొనసాగుతున్నాడని తెలిపారు. కాగా, అనారోగ్య సమస్యలు, భద్రతా దళాల నిరంతర ఒత్తిడి, సిద్ధాంతపరమైన విబేధాలతోపాటుగా పార్టీలో నాయకత్వంలో ఉన్నటువంటి అంతర్గత విబేధాల కారణంగా సీపీఐ(మావోయిస్టు)పార్టీని విడిచి జనజీవన స్రవంతిలో కలవాలనే నిర్ణయం తీసుకున్నాడని తెలిపారు. సీపీఐ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ(డీకెఎస్‌జడ్‌సీ), సౌత్‌బస్తర్ పరిధిలోని చైతన్య నాట్యమంచ్(సీఎన్ఎంలో డివిజనల్ కమిటీ సెక్రటరీ (డీసీఎస్)స్థాయి నాయకుడు అయిన లోకేటి రమేష్‌కు పునరావాసం కింద రూ. 8లక్షలు నగదు బహుమతి ప్రకటించినట్లు, అందులో భాగంగా మంగళవారం రూ. 25వేలు అందచేసినట్లు, మిగతా డబ్బులు డీడీరూపంలో తదుపరి ఇవ్వడం జరుగుతుందని డీసీపీ తెలియచేశారు. కీలక బాధ్యతలో ఉన్న పలువురు సీనియర్ మావోయిస్టు నాయకులు వారు సమిష్టిగా అనుసరించే పంథా, కార్యాచరణ విడిచి జనజీవన స్రవంతిలో కలిసి శాంతియుతమైన జీవితంవైపు అడుగు వేయాలన్నారు. అజ్ఞాత మావోయిస్టు కేడర్లకు "పోరు వద్దు.. ఊరు ముద్దు" అనే పిలుపును మరోసారి పునరుద్ఘాటించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛందంగా లొంగిపోవాలని నిర్ణయించుకునే అజ్ఞాత సీపీఐ(మావోయిస్టు) కేడర్లకు ప్రభుత్వం అమలుచేస్తున్న సమగ్ర పునరావాస పునః ప్రవేశ కార్యక్రమం కింద పూర్తిస్థాయి మద్దతు, రక్షణ, సహాయం అందించబడుతుందని, తద్వారా శాంతియుతంగా, గౌరవప్రదంగా ఉండాలని తెలియచేశారు. సమావేశంలో జనగామ, రఘునాథపల్లి సీఐలు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.